జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 11 సెప్టెంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

# మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

- విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన
- బాలికలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు





## రాష్ట్రంలో విద్యారంగానికి ..

# ప్రభుత్వం పెద్ద పీట

ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుని ఆశీర్వాదం ఉండాలి
-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
మైలార్దేవుపల్లి లోని దుర్గ కన్వెన్షన్ లో రాజేంద్రనగర్ మండలం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట చేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి లోని దుర్గ కన్వెన్షన్ లో నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.

# 14 విదేశీ బల్లులు స్వాధీనం

శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారుల తనిఖీలు
బ్యాంకాక్ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల అరెస్ట్
వారి వద్ద నుండి 14 విదేశీ బల్లులు స్వాధీనం



# భారీ వర్షం కు షేకం వాడక ఫుల్

-నిలిచిపోయిన వాహనాలు
-ఇబ్బంది పడ్డ ప్రజలు
బషీరాబాద్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి





## ప్రభుత్వ ఆధాయానికి

# గండి కొట్టిన రైస్ మిల్లర్

-తాండూరు డివిజన్లో భారీ కుంభకోణం
-కృష్ణ సాయి రైస్ ఇండస్ట్రీస్ మిల్లు నిర్వాహకుల బాగోతం
-రూ 6 కోట్ల విలువచేసే బియ్యం పక్కదారి
-రైస్ మిల్ నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
-ఫోర్జరీ సంతకాలతో మోసగించారు
-పోలీసులను ఆశ్రయించిన రవిందర్ గౌడ్

# ప్రజా సమస్యలన్నీ పరిష్కరించాలి

**- సిపిఎం మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య**
**- పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బర్ల మల్లేష్**
**- పంచాయతీ కార్యదర్శికి సిపిఎం నాయకుల వినతి**



**యాచారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** నానక్ నగర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై దాదాపుగా వారం రోజులుగా ఇంటింటి సర్వే నిర్వహించినట్లు ఆ నాయకులు మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బర్ల మల్లేష్ చెప్పారు. పార్టీ దృష్టికి వచ్చిన సమస్యలపై పంచాయతీ కార్యదర్శి విజయ్ కి బుధవారం ఆ నాయకులు వినతి అందజేశారు. అనంతరం పెద్దయ్య, మల్లేష్ మాట్లాడారు. సర్వేలో ప్రధానంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా సమస్యలు ఎన్నో నెలకొన్నాయని అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య విపరీతంగా ఉందని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచినీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సీసీ రోడ్ల సమస్య ఇంకను ఉందని సీసీ రోడ్ల సమస్యను తీర్చాలన్నారు. ఇదివరకు ఎప్పుడో నాటిన విద్యుత్ స్తంభాలు.. ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని ఓవైపు గాలులకు ఊగుతుండడంతో ప్రమాదకరంగా మారిన స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి నీళ్ల ట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని దాని స్థానంలో నూతన ట్యాంకును నిర్మించి ప్రజా అవసరాలకు అనుగుణంగా అందుబాటులోకి తేవాలన్నారు. సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. వినతి అందజేసిన వారిలో పలువురు నాయకులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలి

**- ఆర్కేపురం డివిజన్ లో పోరాట యోధురాలికి నివాళులు అర్పించిన**
**- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి**



**మహేశ్వరం, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి)** చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటితరం మహిళలు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం నాడు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలేమని అన్నారు. చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, పూన్న గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి, గట్ల రవీంద్ర,సురేందర్ కుమార్ (సురేష్ ) బొడ్డుపల్లి మహేందర్, పగడాల ఎల్లయ్య,పగడాల శ్రీశైలం, అంజి, డల్లి,రాష్ట్ర నాయకులు, డివిజన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల సాధనకు నిరంతరం పోరాటం



**- టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం సైదులు**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. సైదులు, రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్ లు స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన ఎల్బీనగర్ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి సంఘం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐక్యతతో ముందుకు సాగాలని, సమస్యల పరిష్కారం కోసం పోరాట పంథానే మార్గమని వారు పిలుపునిచ్చారు. గుర్తింపు కార్డుల జారీని సులభతరం చేయడంజర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడంఆకస్మిక ప్రమాదాల బారిన పడ్డ జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంనిరుపేద జర్నలిస్టుల కోసం గృహ వసతి, పెన్షన్ పథకాలు అమలు చేయడంవిధి నిర్వహణలో జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టబద్ధ రక్షణ కల్పించడం లాంటి జర్నలిస్టుల ప్రధాన డిమాండ్ల సాధించేందుకు టి డబ్ల్యూ జే ఎఫ్ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని వారు హామీ ఇచ్చారు. అనంతరం టి డబ్ల్యూ జే ఎఫ్ ఎల్ బి నగర్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రుద్రాల శ్రీరాములు దిశ రిపోర్టర్, ప్రధాన కార్యదర్శిగా అయినేని. భగవంతురావు నవ తెలంగాణ, కోశాధికారిగా ఎన్ పర్వతాలు, ఉపాధ్యక్షులుగా రావుల నాగరాజు, రషీద్, డి. మహేష్ హస్తినాపురం, సహాయ కార్యదర్శులు గా వెంకట్ రాములు, సుంకోజు నరసింహ చారి, శ్రీనివాస్ నేత, అడ్వైజర్ సేగ్గెం కిరణ్, జిల్లా కమిటీ సభ్యులుగా సానెం శ్రీనివాస్ గౌడ్, పైల అశోక్ , రాష్ట్ర కమిటీ సభ్యులుగా పొట్లపల్లి అశోక్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల కు జిల్లా కార్యదర్శి సైదులు మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్ సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ లు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చైర్మన్ ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా బొమ్మలపల్లి

**- బొమ్మలపల్లి ని సన్మానించిన మంత్రి తుమ్మల, ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్**



**శామీర్ పేట్, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం చైర్మన్, ప్రధాన కార్యదర్శి,గౌరవ అధ్యక్షులను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నిజాంబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, గౌరవ అధ్యక్షులుగా గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి లను రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ లందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఫోరం సభ్యులను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీవో 60 ప్రకారం వేతనాలు

**- మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన సిఐటియు నాయకులు**
**- మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం నిలబడాలి**
**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించినందుకు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం ను శాలు వాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. చేవెళ్ల మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అనేక దఫాలుగా స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ముందు ఆందోళన,పోరాటాలు నిర్వహించామని తెలిపారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ వెంకటేశం వచ్చిన అతి తక్కువ కాలంలోనే మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా కార్మికుల హక్కుల కోసం కమిషనర్ నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ చేవెళ్ల అధ్యక్ష కార్యదర్శులు గంగారం నరేష్, సి హెచ్ నరేష్ ఉపాధ్యక్షులు దస్తగిరి జనార్ధన్ వెంకటయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఛాంపియన్స్ సిఎంఆర్ స్కూల్..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** హైద్రాబాద్ జిల్లా అద్వర్యంలో తిరుమలగిరి మండల స్థాయి ఖోఖో పోటీలు తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో బోయినపల్లి సిఎంఆర్ హై స్కూల్ అండర్14,అండర్ 17విభాగాలలో బాలుర బాలికల జట్లు విజయం సాధించి ఛాంపియన్స్ గా నిలిచాయని పిఈటి ప్రసాద్ నాయక్ తెలిపారు. మండలంలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించాయని తెలిపారు. పాఠశాలల పిల్లలకు శారీరక శిక్షణ ఉపాధ్యాయులు అందుబాటులో లేని చోట 30నుండి 40నిమిషాల పాటు వ్యాయామాలు,అదేవిధంగా ఆటలపోటీలను ప్రోత్సహిస్తు చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అద్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను పాఠశాల యాజమాన్యం,ప్రిన్సిపల్ సునీత,పిఈటిలు కేతంపల్లి దాస్,మహేందర్,ఉపాధ్యాయులు అభినదించారు.

# భారతదేశంలోని ఐఏసిజి జపాన్‌లోని క్యోటో శ్రీకా యూనివర్సిటీ మధ్య అవగాహన




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో పూర్తిస్థాయి గ్రాడ్యుయేషన్ పీజీ మల్టీమీడియా కోర్సులు అందిస్తున్న మొదటి కళాశాల ఐఏసిజి (ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ కంప్యూటర్ గ్రాఫిక్స్) మాంగా అనిమే కోర్సులు అందిస్తున్న ప్రపంచంలోనే మొదటి విశ్వవిద్యాలయం క్యోటో శ్రీకా యూనివర్సిటీ జపాన్ బుధవారం సాయంత్రం హైదరాబాద్ టి-హబ్ లో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంపై సంతకాలు రామకృష్ణ పొలిన, వ్యవస్థాపకుడ మేనేజింగ్ డైరెక్టర్,ఐఏసిజి మల్టీమీడియా కాలేజ్ షిన్ మత్సుమురా, డైరెక్టర్, సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ కాంటెంపరరీ ఆఫ్రికన్ ఏషియన్ కల్చర్స్, క్యోటో శ్రీకా యూనివర్సిటీ చేసారు. ఈ కార్యక్రమంలో డా. వి.ఎల్.వి.ఎస్.ఎస్. సుబ్బారావు, వైస్ చాన్సలర్, ది యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,తకాషి సుజుకి, చీఫ్ డైరెక్టర్ జనరల్, జెట్రో,చోటా భీమ్ సృష్టికర్త రాజీవ్ చిలకా, వ్యవస్థాపకుడు సీఈఓ, గ్రీన్ గోల్డ్ అనిమేషన్ హాజరయ్యారు. భారత్ జపాన్ విద్యార్థి అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలుతెలంగాణలోకి గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసులు తీసుకువచ్చే ఇండస్ట్రీ అకాడెమియా లింకేజెసడా. సుబ్బారావు అన్నారు: "భవిష్యత్తులో డిగ్రీలకు విలువ ఉండదుకౌశలాలు, సామర్థ్యాలకే విలువ ఉంటుంది. ఏఐ వేగంగా విస్తరిస్తున్న ఈ కాలంలో, పాఠశాలలు, కళాశాలలు రివాల్వింగ్ కరికులం అవలంబించాలి. షిన్ మత్సుమురా పేర్కొన్నారు: "జపాన్‌లో జనాభా వృద్ధాప్యం వైపు సాగుతోంది. కాబట్టి భారత యువ ప్రతిభ అత్యవసరంగా అవసరం. రామకృష్ణ పొలిన అన్నారు. ఏఐ జనరేటివ్, విఆర్, ఏఆర్ యుగంలో ఉన్నాం. భారతదేశపు సాంస్కృతిక సంపదుమా 3 కోట్ల దేవుళ్లుఅనంతమైన కంటెంట్ అవకాశాలను ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 30% ప్రోత్సాహకాలు, నాకో ఏర్పాటుతో భారత్ గ్లోబల్ కంటెంట్ హబ్ అవుతుంది. ఈ సందర్భంలో "స్ట్రెస్-ఫ్రీ ఇంటర్మీడియేట్ ఇన్ సిజిఏ (కంప్యూటర్ గ్రాఫిక్స్ అనిమేషన్)" ను ప్రారంభించారు. ఇది కళ, కథ చెబుట, సాంకేతిక సృజనాత్మకతపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ప్రత్యేకంగా రూపకల్పన చేయబడింది. డా. సురేష్‌మదిరాజు, ప్రిన్సిపల్, ఐ ఏసిజి మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని ఐటీ ఎకోసిస్టమ్, పెరుగుతున్న క్రియేటివ్ ఇండస్ట్రీలతో, తెలంగాణ గ్లోబల్ మాంగా అనిమే ప్రతిభకు కేంద్రంగా మారబోతోంది. పరిశ్రమ నేపథ్యం జపాన్ ప్రపంచ అనిమేషన్ వినియోగంలో 60% వాటా కలిగి ఉంది. అనిమే పరిశ్రమ విలువ యుఎస్ డి 25ం బిలియన్‌బీ ప్రతి సంవత్సరం 1,000 కొత్త మాంగా టైటిల్స్, 300ం అనిమే సీజన్లు ఉత్పత్తి అవుతున్నాయి. అనిమేషన్ ఉత్పత్తి ఖర్చులు అమెరికా ప్రాజెక్టుల కంటే 10 రెట్లు ఎక్కువ, ఇది తెలంగాణకు పెట్టుబడులు, ఉద్యోగాలు, అవుట్‌సోర్సింగ్ అవకాశాలను తెస్తుంది. జెట్రో ద్వారా జపాన్ స్టూడియోలతో భాగస్వామ్యాలు, ప్లేస్‌మెంట్స్, అవుట్‌సోర్సింగ్ లింకేజెస్ సులభతరం అవుతాయి. ఈ ఎంఓయు తెలంగాణను ప్రపంచ స్థాయి క్రియేటివ్ టాలెంట్ ఎగుమతి కేంద్రంగా నిలబెడుతుంది,అని రామకృష్ణ పొలిన అన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**
**- చేవెళ్లలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ వీర నారీ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, ధార్మిక పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. చాకలి ఐలమ్మ ఆశ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్ బీజేవైఎం మండల జనరల్ సెక్రెటరీ మధుకర్ రెడ్డి, రజక సంఘం నాయకులు చాకలి శ్రీనివాస్, వడ్డే గణేష్, అభిలాష్ బాబు భార్గవ్ రెడ్డి, బొజ్జ రఘునాథరెడ్డి సురేందర్ రెడ్డి, జయసింహారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట పంథా నేటి తరానికి ఆదర్శం

**- ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు**
**- ఐలమ్మ విగ్రహానికి సిపిఎం నాయకుల నివాళులు**
**- బలహీనులచే బందూకు పట్టించిన ఘనత ఐలమ్మదే**



**యాచారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** వీరనారి, దీరవనిత చాకలి ఐలమ్మ పోరాట పటిమ, పోరాట పంథా నేటి తరాలకు ఎప్పటికీ ఆదర్శంగానూ స్ఫూర్తిదాయకంగా నిల ుస్తోందని మండల సిపిఎం నాయకులు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ నాయకులు మాట్లాడారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఐలమ్మ పోరాట పంథా నేటి తరానికి ఆదర్శమన్నారు. ఐలమ్మ కమ్యూనిస్టుల సహాయంతో దొరలను భూస్వాములను పెత్తందారులను తరిమి కొట్టారని ఇదే తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిగా మారి ఎందరికో ప్రేరణగా నిలిచిందన్నారు. బాంచన్ దొర కాళ్లు మొక్కుతా అన్న బలహీనుల చేత బందూకు పట్టించిన ఘనత చాకలి ఐలమ్మదే అని కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, కొంగు నడుము చుట్టి, చేత కొడవలి పట్టి, దొరల గుండెల్లో బడబాగ్నిలా, నిప్పు కనికలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని కొనియాడారు. మండల కార్యదర్శి అలంపల్లి నర్సింహా, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పీ. బ్రహ్మయ్య, జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు యంజే వినోద్ కూమార్, చెట్టమోని సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 119డివిజన్ బిజెపి నాయకుల సంబరాలు..




**సికింద్రాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** భారతదేశ ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా ఓల్డ్ బోయి నిపల్లి119డివిజన్ లోని బిజెపి కార్యా లయం వద్ద సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి ఆద్వ ర్యంలో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ విజయం దేశ ప్రజలందరి విజయమని అన్నారు. భవిష్యత్ లో అన్ని రాష్ట్రాలలో బిజెపినే ప్రజలకు పూర్తిగా నమ్ముతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లోల్ల శేఖర్,హర్జీత్ సింగ్,ప్రేమ్ ముదిరాజ్,మధు ముదిరాజ్,సాయి,వెంకటేశ్,లడ్డు,కిరణ్ సాయి,రమేష్,సందీప్ సింగ్,మహేష్ పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ వాణిలో వెల్లువెత్తిన దరఖాస్తులు...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 8వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటోన్మెంట్ వాణి కార్యక్రమం బుధవారం స్థానిక బోయినపల్లిలోని కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 8వార్డులకు చెందిన ప్రజలు వివిధ దరఖాస్తులు సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తు ప్రజల నుండి వచ్చిన ఆయా దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారుల వద్దకు దరఖాస్తుదారులను తీసుకెళ్లి సమస్యలు వివరించారు. అయితే గతంలో గృహజ్యోతి పథకానికి రేషన్ కార్డులు లేక పలువురు లబ్ధిదారులకు అర్హత ఉన్నా పథకం అమలు కాలేదని వాపోయారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ వాణిలో నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన పలువురు లబ్ధిదారులు గృహజ్యోతి పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని పెద్దఎత్తున ఎమ్మెల్యేకు దరఖాస్తులు అందజేశారు. అయితే ఈ కంటోన్మెంట్ వాణి కార్యక్రమానికి ఇందిరమ్మ ఇండ్లకై,అదేవిధంగా పెన్షన్ లు,గృహజ్యోతి,నూతన రేషన్ కార్డుల దరఖాస్తులే అధికంగా రావడం గమనార్హం. కంటోన్మెంట్ వాణిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఎమ్మెల్యే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ వినూత్న కార్యక్రమం చేపట్టగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,గృహజ్యోతి,పెన్షన్ ల దరఖాస్తులే అధికంగా రావడంతో అక్కడే ఉన్న బోర్డు అధికారులు వారికి సంబంధంలేని దరఖాస్తులు రావడంతో ఏం చేయాలో పాలు పోక మిన్నకుండిపోయారు. అయితే వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కంటోన్మెంట్ బోర్డు అధికారులు సంయుక్తంగా ఒకే వేదిక వద్దకు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవడం శుభ పరిణామం అని,గత పాలకులు 10ఏళ్ళుగా ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడంతో సమస్యలు ఎక్కడికక్కడే పేరుకుపోయాయని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు,500లకే గ్యాస్ సిలిండర్ పథకాలకు అర్హులైన దరఖాస్తులు అందజేశారని,అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్రప్రభుత్వసంక్షేమ పథకం అందడమే తన లక్ష్యం అన్నారు. తాగునీటి సరఫరా,అంతర్గత రహదారులు,వీధిదీపాలు,శానిటేషన్ తదితర సమస్యలపై ప్రజలు కంటోన్మెంట్ బోర్డు అధికారులకు వినతి పత్రాలు అందజేశారని,కంటోన్మెంట్ వాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తీరుతాయని భావిస్తున్నాను ప్రజల సమస్యలను రికార్డు చేసుకుని ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్,బేగంపేట ఎసిపి గోపాలకృష్ణ మూర్తి,ట్రాఫిక్ అడిషనల్ డిసిపి వేణుగోపాల్ రెడ్డి,బోయినపల్లి సిఐ తిరుపతి రాజు,డిఐ సర్దార్ నాయక్,ట్రాఫిక్ సిఐ జానకిరాం,బోర్డు ఇంజనీరింగ్ విభాగం అధికారులు,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,నాయకులు ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## జెబిఎస్ బస్టాండ్ సమీపంలోని అక్రమ నిర్మాణాల తొలగింపు....

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ సమీపంలో ఉన్న పలు అక్రమ వ్యాపార కట్టడాలను కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నడుమ కంటోన్మెంట్ అధికారులు,సిబ్బంది బుధవారం తొలిగించారుఐ. జెబిఎస్ నాలా సమీపంలో దుకాణాల సముదాయాలు నిర్మించి వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్న వారికి కంటోన్మెంట్ అధికారులు గతంలోనే నోటీసులు జారీ చేశారు. కంటోన్మెంట్ అధికారులు జారీ చేసిన నోటీసులకు వ్యాపారస్తులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బుధవారం తెల్లవారుజామున జెసిబి ల సహాయంతో అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అక్రమ కట్టడాల కూల్చివేత సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో బారీ బందోబస్తు నడుమ అక్రమ వ్యాపార సముదాయాలను తొలగించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులు మాట్లాడుతు తమపై కక్ష సాధింపు చర్యతోనే ఈ కూల్చివేతలు చేపట్టారని ఆరోపించడం అందరిని ఆలోచింపజేసింది. కూల్చివేతల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఆయా వ్యాపార సముదాయాల యజమానులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# బీసీలంతా ఏకతాటిపైకి రావాలి : అయితగోని రాఘవేంద్ర గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** బీసీలంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం సిద్ధించడం ఖాయమని బీసీ యునైటెడ్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయితగోని రాఘవేంద్ర గౌడ్ అన్నారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్స్ లో బీసీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు రాజరాంయాదవ్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు పుటం పురుషోత్తమరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయితగోని రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు పాలకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను మోసం చేస్తూనే వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగుతున్నా, పాలకులు వారి ప్రయత్నాలకు కళ్లెం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాధికారం దిశగా బీసీ యునైటెడ్ ఫ్రంట్ అడుగులు వేస్తుందని, త్వరలోనే రాజ్యాధికారం సాధించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గతకొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య సేవలు ఎనలేనివని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కొనియాడారు. రాజ్యాధికారం సాధించాలంటే బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాలూరి రామకృష్ణయ్యకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో అత్యంత సన్నిహితం ఉందని, గతంలో బీసీలకు రావాల్సిన వాటాలపై ఆయన జాతీయ స్థాయిలో పోరాటం చేశారని గుర్తు చేశారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన అయితగోని రాఘవేంద్ర గౌడ్ యువకుడని, ఆయనకు పోరాటం చేసే ఓపిక, సత్తా ఉందని ప్రశంసించారు. వీరి ఆధ్వర్యంలో బీసీలకు రావాల్సిన వాటా సాధించుకోవడంతో పాటు రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. బీసీలకు రాజ్యాధికారం కోసం జరిగే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇప్పటికే అనేక పోరాటాలు చేయడం జరిగిందని బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య అన్నారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రాఘవేందర్ గౌడ్ కు అప్పజెప్పడం జరిగిందని, ఆయన యువకుడు, సమాజం పట్ల మంచి స్పృహ కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చేవరకు తమ పోరాటాలు ఆగవని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న ఆమె విగ్రహానికి బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు అయితగోని రాఘవేంద్ర గౌడ్ బీసీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎల్బీనగర్ రింగ్రోడ్ నుండి సహారా రోడ్ లో ఉన్న ఎన్ని రెడ్డి గార్డెన్స్ సభా ప్రాంగణం వరకు కార్లు బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ కోశాధికారి పాలూరి లక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు వాసు కె. యాదవ్, కోశాధికారి డాక్టర్ కాసోజు విద్యారాణి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాపార్తి కుమార్ గార్కే, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోర శ్యాంసుందర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు బొంగు వెంకటేష్ గౌడ్, వేముల కొండల గౌడ్ బైరు శేఖర్ గౌడ్, బడేటి సత్యనారాయణ, అంజయ్య గౌడ్, చంద్రపాల్, వెంకటేష్ గౌడ్, అధిక సంఖ్యలో మహిళలు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

## -ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**మహేశ్వరం కలెక్టరేట్, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి శాసన మండలి చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారని, ధాకృష్ణన్, ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్ గా కూడా పని చేశారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ ని గౌరవించి వారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, పై చదువులకు ప్రోతహిస్తూ తల్లి తండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే బాధ్యత తీసుకుంటున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ ఉపద్యాయులుగా 207 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. సమాజంలో మార్పుకు ఉపాధ్యాయులే ముఖ్యమని, ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరికీ మార్గదర్శకులు గురువులు అన్నారు. ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే ఉంటుందన్నారు. ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తాడు. కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయులని, గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం జరిగిందని, సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని, విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులేనని అన్నారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడంలో ప్రత్యేకమైన స్థానం ఉపాధ్యాయులదేనని, మాడల్ స్కూల్స్ మరియు గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజాన్ని అందించేది కేవలం ఉపాధ్యాయులేనని, ఎదుటి వారిని గౌరవించే ప్రవర్తనను విద్యార్థులకు నేర్పించేది విద్యను బోధించే ఉపాధ్యాయులేనని, సమాజంలో పెరుగుతున్న చెడు రుగ్మతలను పారద్రోలాడనికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని, విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థానానికి ఎదగడానికి ఉపాధ్యాయుని బోధనలు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమేనని, మనకు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే మనందరికీ జ్ఞానం, విలువలు అబ్బినవని, మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలని, విద్య వచ్చిన వారికి సమాజంలో మంచి గౌరవం ఉంటుందని, విద్యావేత్తలకే ఎక్కువ గౌరవం ఉంటుందని, అలాంటి విద్యావేత్తలను తయారు చేసేది గురువులేనని శాసన మండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి, దయానంద్ గుప్తా అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన 207 మంది ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక, మరియు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సుశీందర్ రావు, మండల విద్యాధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా వైద్యశాల మలి సీల్



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** డాక్టర్ నిర్లక్ష్యం కారణంగా వ్యక్తి మృతి చెందిన ఘటనతో ఆసుపత్రికి వైద్యాధికారులు సీల్ చేశారు. ప్రభుత్వ వైద్య అధికారులు వేసిన సీల్ తొలగించి యధా విధిగా సేవలను కొనసాగిస్తున్నారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు జిల్లా ఉపవైద్యాధికారి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో బుధవారం ఆస్పత్రిని మలి సీల్ వేశారు. వివరాల్లోకెళ్తే... మార్చ్ 29 2025 నా చేవెళ్ల మున్సిపాలిటీ కేసారం వార్డుకు చెందిన కళ్లెంల శ్రీకాంత్ తండ్రి నరసింహులు. స్థానిక నర్సింగ్ హోమ్ లో డాక్టర్ విజయ్ నిర్లక్ష్యం వల్ల ఆపరేషన్ వికటించి తన తండ్రి నరసింహులు చనిపోయాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జిల్లా వైద్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ అన్నపూర్ణ సిబ్బందితో చేవెళ్ల ప్రజా వైద్యశాలకు సీల్ వేశారు. దేశ్ముఖ శేషవరావు అనే వ్యక్తి జిల్లా వైద్యాధికారికి చేవెళ్ల ప్రజా వైద్యశాల తిరిగి ఓపెన్ చేశారన్న విషయంపై ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగేంద్రబాబు మొయినాబాద్ వైద్యాధికారిణి సిబ్బందితో కలిసి ప్రజా వైద్యశాలను తిరిగి సీల్ వేశారు. సీల్ తీసిన ఆస్పత్రి యజమాన్యంపై వైద్యశాఖ అధికారులు ఏలాంటి చర్యలు తీసుకుంటారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అకాన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులే దాతలై

## -ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఆకాంపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల



**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అకాన్ పల్లి పాఠశాలలో ఉపాధ్యాయులే చందాలు వేసుకుని పాఠశాలకు అవసరమైన ప్రింటర్, ప్రొజెక్టర్, సౌండ్ సిస్టంను కొనుగోలు చేసి బుధవారం మహేశ్వరం మండలం బాయ్స్ హైస్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శంకరయ్య చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అలాగే ప్రొజెక్టర్ ను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలమణి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎస్. జీ. టీ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవలే పదోన్నతి పొందిన శ్రీనివాసులును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వివేక్ ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ బృందం శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి పూనుకున్న ప్రధానోపాధ్యాయులు ఎస్. వివేక్ తోపాటు అధ్యాపకులను ఎంఈవో కస్నా నాయక్ ఫోన్ చేసి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీరజ, వేదవతి, సాజిదా, కవిత, రాధిక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య



**యాచారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)**: వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి దక్కాలని సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విస్నూరు దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి ఆగడాలకు రజాకార్లకు పోరాడిన విరవనీత చిట్యాల ఐలమ్మ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య అన్నారు. ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ధర్మన్నగూడలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంజయ్య మాట్లాడారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికి స్ఫూర్తిదాయకం అన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో ఏందరో నాయకుల త్యాగాల వలన లక్షల ఎకరాల భూముల్ని పంచి గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేసిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. అలాంటి చరిత్రను ఎలాంటి చరిత్ర లేని కొన్ని పార్టీల నాయకులు నిస్సిగ్గుగా ప్రచారం చేస్తున్నారని ప్రచారాన్ని ఎండ గట్టాలని అన్నారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పి రమేష్, తాజా మాజీ సర్పంచ్ భాషయ్య, సత్యనారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలి

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్



**యాచారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** చిట్యాల ఐలమ్మ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని, కమ్యూనిస్టు నాయకురాలని భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఎర్రజెండా చేతబట్టి రజాకార్లకు, భూస్వాములతో వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ పట్టణ కార్యదర్శి డి. కిషన్ అన్నారు. తూర్కయంజాల్ లో సిపిఎం శ్రేణులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నిజాం రాజు పరిపాలనలో విసునూరు దేశ్ ముఖ్, రామచంద్ర రెడ్డి అనే హిందూ భూస్వానికి వ్యతిరేకంగా తన భూమి రక్షణ కోసం సమరశీలంగా పోరాడారని కొనియాడారు. నేటి సమాజంలో దోపిడీ పీడనలకు గురవుతున్న వారంతా ముఖ్యంగా మహిళలు ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు దమ్ముంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేయాలి

## -టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌంటి విక్రమ్ యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌంటి విక్రమ్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. ఇటీవల రహమత్ నగర్ డివిజన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన



బీఆర్ఎస్ నేతల బూత్ మీటింగ్ లో కేటీఆర్ లంగాలు కాంగ్రెసోళ్లు, లంగా పనులు కాంగ్రెసోళ్లు చేస్తారని చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే ఈ వ్యాఖ్యలను వెనక్కితీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ కాలంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికి వరకు కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిపై కేటీఆర్ పోటీ చేసి గెలిస్తే తాము లంగాలమని భావిస్తామని, లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లంగాలు అని ఒప్పుకోవాలని సూటిగా ప్రశ్నించారు.

# బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ ఆకస్మిక తనిఖీ చేపట్టిన చిలుకా

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి బుధవారం తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో మార్కెట్ కు విచ్చేసి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.



ఈ సందర్భంగా మార్కెట్ కు వచ్చే వివిధ రకాల పండ్ల దిగుమతులను వాటికి సంబంధించిన రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. మార్కెట్ లో పనిచేస్తున్న హమాలీల సమస్యలను, వర్తకుల ఇబ్బందులను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారం కోసం వారి నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. రాష్ట్రం నుండే కాకుండా దేశంలోని నలుమూలల నుండి వచ్చే పండ్ల దిగుమతుల దృష్ట్యా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అక్కడే అధికారులను ఆదేశించారు. హమాలీలకు వర్తకులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలన్నారు, ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర్ చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, మార్కెట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ జీవితం మహిళలోకానికి ఆదర్శప్రాయం

## -సిపిఎం డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

## -సిపిఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం మహిళా లోకానికి ఆదర్శమని సిపిఐ పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ సిపిఐ పార్టీ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళల్లో చైతన్యాన్ని రగిలించి రైతు కూలీలను, రైతులను ఏకతాటిపై తెచ్చిన మహనీయురాలు ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ తెగువ మహిళ లోకానికి ఆదర్శం అని అన్నారు. మహిళా చైతన్యానికి మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన గొప్ప వ్యక్తి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చేవెళ్ల పట్టణ ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరేష్ సిఐటియు ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి నవాజ్ కోశాధికారి శ్రీశైలం వెంకట్ రాములు మహేందర్ రమేష్ ఎస్ఎఫ్ఐ



మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మండల నాయకులు చందు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో వాటర్ వర్క్స్ ఎం.డి.అశోక్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని బుధవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు, ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దానిలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్, మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్ల ప్రధానంగా ఎదుర్కొంటున్న ట్రంక్ లైన్స్ సమస్యల గురించి పలు కాలనీ సంక్షేమ సంఘ సభ్యులచే పలు సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగాసాగర్ కాంప్లెక్స్ మీద నుంచి వచ్చే డ్రైన్స్ నీరు గుర్రంగుడా ఫారెస్ట్, హరిహరపురం కాలనీలోకి రావడం జరుగుతున్న నేపథ్యంలో ఫారెస్ట్ నందు రెండు చెరువుల కూపంగా కావడం జరిగిన నేపథ్యంలో ఫారెస్ట్ మురికినీరు చేరి తీవ్ర దోమలు రావడం జరుగుతుంది అని అన్నారు. అట్టి ఫారెస్ట్ మురికికూపంగా మారుతుండడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు ఫారెస్ట్ను నాశనం చేస్తున్నారు అని అట్టి పనులు ఆపడం జరిగింది అని అన్నారు. కావున యుద్ధప్రాతిపదికన సాగర్ కాంప్లెక్స్ కల్వర్టు నుంచి అలాగే హరిహరపురం కాలనీ దగ్గర ఉన్న డ్రైనేజీ ఛాంబర్ వద్ద కలపడానికి షార్ట్ టెండర్ ఏర్పాటు చేసి తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. వారు వెంటనే స్పందించి దాదాపు 17 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అందుకు కాలనీ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ వద్ద దాదాపు మూడు నెలల క్రితం ఆగిపోయిన ట్రంక్ లైన్స్ పనులు వెంటనే ప్రారంభం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన కమిషనర్ గారు రెండు, మూడు రోజుల్లో అట్టి కాంట్రాక్టర్ పనులు ప్రారంభం చేయకపోతే బ్లాక్ లిస్టులో పెట్టి షార్ట్ టెండర్ వేయించి 15 రోజుల్లో పనులు ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీప్రియ కాలనీ, దుర్గ నగర్, వెంకటేశ్వరకాల ,పీ%ఆ%టీ. కాలనీ రాజేశ్వరి కాలనీ, మైత్రి విల్లాస్ తదితర కాలనీలకు ట్రంక్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని కొన్ని కాలనీలు మరియు శివారు ప్రాంతాల్లో ఇండ్లు పెరిగి మంచినీరు సరిపోవడం లేదని కావున మంచినీరు తక్కువగా వస్తున్న ప్రాంతాల్లో మంచినీటి సదుపాయాలు కల్పించాలని కోరారు. దీనిపై మెట్రో వాటర్ వర్క్స్ ఎం.డి. అశోక్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు ఎం.డి. గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ ఉపాదక్షులు మరియు హరిహరపురం కాలనీ జనరల్ సెక్రటరీ సందడి సందీప్ రెడ్డి, సాగర్ కాంప్లెక్స్ ఫేస్. 1 అధ్యక్షులు కృష్ణరెడ్డి, సాగర్ కాంప్లెక్స్ ఫేస్. 2 అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సిరిపురం కాలనీ అధ్యక్షులు ముత్యంరావు, వినూత్న కాలనీ అధ్యక్షుడు నరేన్ రెడ్డి, గాంధీ నగర్ సౌత్ అధ్యక్షులు కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేల్స్ ఫోర్స్ సర్టిఫికేషన్ పరీక్షలకు ప్రత్యేక ప్రొవైడర్ గా మారిన పియర్సన్

**బంజారాహిల్స్, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** పియర్సన్, దాని పియర్సన్ వియుఈ వ్యాపారం, కంప్యూటర్ ఆధారిత పరీక్షా పరిష్కారాలలో ప్రపంచ అగ్రగామి, ప్రపంచవ్యాప్తంగా సేల్స్ ఫోర్స్ సర్టిఫికేషన్ పరీక్షల ఏకైక ప్రొవైడర్గా ప్రపంచంలోని ఏఐ సీఆర్ఎం అయిన సేల్స్ ఫోర్స్తో ప్రత్యేకమైన బహుళ-సంవత్సరాల సహకారాన్ని ప్రకటించినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధునాతన సాంకేతికతలు, ఏఐ వ్యాపారాల పని విధానాన్ని పునర్నిర్వచిస్తున్న సమయంలో, నిపుణులు మరియు సంస్థలు తమ నైపుణ్యాలను పదునుగా మరియు సంబంధితంగా ఉంచడానికి పరుగులు తీస్తున్నాయి. పియర్సన్, సేల్స్ ఫోర్స్ కలసి ఈ డిమాండు తీరుస్తున్నాయి, పియర్సన్ ఈ యొక్క విశ్వసనీయ పరీక్షా వ్యవస్థలను సేల్స్ ఫోర్స్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ లో ఏకీకృతం చేస్తూ, ఉద్యోగులు, యజమానులను వారి వ్యాపారాలు, వినియోగదారులకు ఎక్కువ విలువను అందించడానికి అత్యంత ప్రస్తుత, ధృవీకరించబడిన సేల్స్ ఫోర్స్ నైపుణ్యాలతో సన్నద్ధమవుతాయన్నారు.

# ముషాక్ ఈవీ తయారీకి ఆమోదం పొందిన మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్

**సోమాజిగూడ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ వ్యాపారంలో నిమగ్నమైన ఈవీ పరిశ్రమలో ప్రముఖ సంస్థ మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్ దాని బ్యాటరీతో పనిచేసే 4డబ్ల్యు గూడ్స్ క్యారియర్, ఎన్-1 అయిన "ముషాక్ ఈవీ" తయారీకి ఆమోదం పొందినట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ముషాక్ ఊప అన్ బ్రేకబుల్ బాడీని కలిగి ఉంది. మన్నిక, భద్రతను నిర్ధారిస్తుంది మరియు 100శాతం మేక్ ఇన్ ఇండియా. ఇది పూర్తిగా భారతదేశంలోనే తయారు చేయబడింది, స్థానిక పరిశ్రమలకు మద్దతు ఇస్తుంది. ఇంకా, ఇది రాబోయే ప్రభుత్వ సబ్సిడీకి అర్హత కలిగి ఉంటుంది. ఇది ప్రభుత్వం నుండి రాబోయే సబ్సిడీలకు అర్హత పొందుతుంది. భారతదేశం కొరియా మధ్య ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు మరియు లిథియం-అయాన్ బ్యాటరీల అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞాన బదిలీని సులభతరం చేయడం ఈ సమావేశం యొక్క ఉద్దేశ్యం. కొత్త ఎలక్ట్రిక్ వాహన షోరూమ్ను ప్రారంభించినట్లు తెలిపారు.



# బూర నర్సయ్య గౌడ్, తూళ్ళ వీరేందర్ గౌడ్ కు సన్మానం

### సన్మానించిన మండల బిజెపి శ్రేణులు

### పార్టీ మరింత బలోపేతానికి సమిష్టిగా పని చేయాలి

**యాచారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర కమిటీలో నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులు మాజి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను, ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన తుళ్ళ వీరేందర్ గౌడ్ ను మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకై నాయకులు కార్యకర్తలు అంతా సమిష్టిగా పని చేయాలని నరసయ్య గౌడ్ వీరేందర్ గౌడ్ సూచించినట్లు చెప్పారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే వారిని పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని తద్వారా పార్టీ పదవుల్ని కట్టబెడుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి పార్టీ గెలిచేలా బిజెపి జెండా ఎగరేలా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు



గోగికర్ రమేష్, మాజి సర్పంచ్ ఆంబోజి జగదీష్ యాదవ్, మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, బీజేవైఎం జిల్లా నాయకులు గొరిగే బీరప్ప, మండల అధికార ప్రతినిధి సాటు మల్లేష్, ఓబీసీ మోర్చా, ఎస్సి మోర్చా అధ్యక్షులు పల్లపు నరేష్,గడ్డం దయాకర్, యువమోర్చ ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు, నాయకులు విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి )** వెట్టి చాకిరీ విముక్తి కోసం,భూమి కోసం,బువ్వ కోసం,ఆత్మ గౌరవం కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుకామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాది రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం రావి నారాయణ రెడ్డి ఫేజ్ 3 భూ పోరాట కేంద్రంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అజ్మీర హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరు అయ్యి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆందోజ రవీంద్ర చారి మాట్లాడుతూ సాధారణ మహిళగా కూలీ పనులు చేసుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్న విసునూరు గ్రామ వాసి చిట్యాల ఐలమ్మ తన గ్రామంలో జరుగుతున్న దోపిడికి అరాచకాలకి అణిచివేతకి వెట్టిచాకిరి విముక్తి కొరకు తుపాకి బట్టి సాయుధ పోరాటం చేసిందని అన్నారు.వేలాది గ్రామాలు విముక్తి కావటంలో లక్షల ఎకరాల భూములు పంచిపెట్టడంలో చాకలి ఐలమ్మ పాత్ర సాయుధ పోరాటంలో మరువలేనిదని అన్నారు అదే పోరాట స్ఫూర్తితో నేడు దోపిడీ పీడనలకి అణిచివేతకి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలంతా పోరాటాలు చేసి భూమి లేని వాళ్ళకి భూమి ఇండ్లు లేని వాళ్లకు ఇండ్లు దక్కించుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారానే తెలంగాణ ప్రాంత ప్రజలకి స్వాతంత్రం లభించిందని ఆ పోరాటంలో భాగస్వామ్యమై నాయకత్వం వహించిన ప్రతి ఒక్కరి విగ్రహాలని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలనీ అలాగే రైతాంగ పోరాటాన్ని నాయకత్వం వహించిన వారి జీవిత చరిత్రలని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ,వేణు గోపాల చారీ,కాటి అరుణ పొట్టి నవనిత దాసరి ప్రసాద్,సైదులు ముదిరాజ్,డౌలరాములు,కారంపొడి నర్సింహా గణేష్,పేరాల గోపి,బిచ్చు నాయక్,వీరేష్,సుధకర్,పాండు,సైదమ్మ,నీలా,రాములు,రవళి,పా%శీ%డు, యాదగీరి,బాల్ రెడ్డి, కాసి,సకాలి నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

# అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు నూతన రోడ్డును నిర్మించాలి

**- అందెల శ్రీరాములు కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు**

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో అతి తొందర్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి**

**- అందెల శ్రీరాములు యాదవ్**

**మహేశ్వరం, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలానికి సంబంధించిన లేమూర్, తిమ్మాపూర్, బైరాగి గూడా, రాచులూరు గ్రామాల ప్రజలు శ్రీశైలం హైవే లో ఉన్నటువంటి అవేర్ మాధవన్జి హాస్పిటల్ నుండి వయా లేమూర్ నుండి తిమ్మాపూర్ వరకు నూతన రోడ్డు నిర్మించాలని అదే దారిలో ఉన్నటువంటి అటవీ శాఖకు సంబంధించిన భూమిలో రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు నిర్మాణం కోసం కృషి చేయాలని బుధవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర



మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఇట్టి రోడ్డు కోసమై సంబంధిత కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరిలి గారి దృష్టికి తీసుకెళ్లారని అతి తొందరలో నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర డైరీ ఫామ్ కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి , కందుకూరు మండలం బిజెపి ఉపాధ్యక్షులు బండ ఆంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు ఎడ్ల వెంకటేష్, శివప్రసాద్, గంగపుత్ర మహేష్, బీజేవైఎం నాయకులు పి శివ, యాదగిరిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగింది

### ఉత్తమ ఉపాధ్యాయురాలు

### సెకండరి గ్రేడ్ టీచర్, ఎంపిపిఎస్ అనాజ్ పూర్ ఊరడి లావణ్య

**మహేశ్వరం, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందని దానితోపాటు మరింత బాధ్యత పెరిగిందని సెకండరి గ్రేడ్ టీచర్, ఎంపిపిఎస్ అనాజ్ పూర్ ఊరడి లావణ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరూ చాలా పేద విద్యార్థులు. వారికి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి నేటి పోటీ ప్రపంచంలో రాణించే విధంగా విద్య బోధన చేయటం నా ప్రథమ లక్ష్యం. చదువుతోపాటు విద్యార్థులకు సామాజిక బాధ్యత కూడా నేర్పడం కర్తవ్యంగా ముందుకు సాగుతున్నాను. నాకు ఈ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా, మండల విద్యాధికారులకు ధన్యవాదాలు.



## అవమానం భరించలేక మనస్థాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్య



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** :అవమానం భరించలేక మనస్థాపన గురైన ఓ వ్యక్తి ఇంట్లో ఫ్యాన్ కొక్కానికి చీరతో ఉరి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీలోని ఆరవ బ్లాక్ 302 ఫ్లాట్లో నివసించే బెల్లంపల్లి రాజు (55) సంవత్సరాలు కార్పెంటర్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా మంగళవారం రాత్రి విధులు ముగించుకొని తన ఫ్లాట్ కు వెళ్లే సమయంలో అనుకోకుండా ఒక మహిళకు చెయ్ తగడంతో రాజును అసభ్య పదజాలంతో దూషించి చుట్టు ప్రక్కల వారితో సైతం నిందలు వేయడంతో పాటు, తెల్లవారి సరికి మా బంధుమిత్రులతో తగాదాలకు వస్తామని ఆ మహిళ దూషించింది. దీంతో మనస్థాపానికి గురైన రాజు బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఫ్యాన్ కొక్కనికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు సూరారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అవమానానికి గురిచేసిన ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆ మహిళలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు శశికళ కు ఎమ్మెల్యే అభినందన



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కేసారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పూజారి శశికళను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అభినందించారు. ఆమెను శాలువా కప్పి సత్కరించారు. అంకితభావంతో విధులు నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## వేలం పాటలో లడ్డూని కైవాసం చేసుకున్న బిజెపి నాయకురాలు రాచమల్ల అనిత రఘు గుప్తా

**- కొలను శంకర్ రెడ్డికి అటు ప్రసాదం అందజేసిన**

**- బిజెపి నాయకురాలు రాచమల్ల అనిత రఘు గుప్తా**





**మహేశ్వరం, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి )** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం సాయి టౌన్షిప్ కాలనీలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు వద్ద లడ్డు వేలం పాటలో ఒక లక్ష 13వేల రూపాయలకు రాచమల్ల అనిత రఘు గుప్తా లడ్డు కైవసం చేసుకున్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. వారు కోరిన కోరికలు నెరవేరి ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు కొలను శంకర్ రెడ్డి ని కలిసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అందరికీ అంతా మంచి జరగాలని కొలను శంకర్ రెడ్డి కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**- చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం**

**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడపోద్దని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం సూచించారు. చేవెళ్ల కోర్టు సముదాయంలో లోక్ అదాలత్ కొనసాగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో విశ్రాంత జడ్జి సాంబశివరావు పాల్గొని బుధవారం 51 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారం అయ్యాయని జరిమానాలు 83000 వేలు చెల్లించారన్నారు. వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## టీచర్లు చాలీచాలని జీతాలతోటి అంగన్వాడి సెంటర్లు నడుపుతున్న తీరు

**సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్**




**మహేశ్వరం, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం అంగన్వాడి టీచర్స్ ప్రాజెక్టు మహాసభ సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ అధ్యక్షతన కందుకూరులో జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా , శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కవిత మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు చాలీచాలని జీతాలతోటి అంగన్వాడి సెంటర్లు నడుపుతున్నారు అదనంగా పని భారం మోపుతున్నారు అని అన్నారు. పీఎం విద్యను ప్రభుత్వం తీసుకొచ్చిఅంగన్వాడి సెంటర్లను. నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల అప్పుజెప్పాలి విద్యా బోధన బాధ్యత అంగన్వాడి ఉద్యోగులకు ఇవ్వాలి ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి ఓకే ఆన్లైన్ యాప్ ఉండాలి సెల్ ఫోన్లు ఇచ్చి పని చేయమని అంటున్నారు ఆ సెల్ ఫోన్లు సహకరించాలంటే 5 జి తో . కూడిన నెట్వర్క్ మొబైల్ ఫోన్ ఇవ్వాలి అన్నారు అలాగని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన కనీస వేతనం అంగన్వాడీ టీచర్లకు 18 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని అన్నారు %అషెంం% మంత్రిగారి హామీ ప్రకారం సమ్మెలో ఉన్న 24 రోజుల ఆ వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు బెనిఫిట్స్ జీవో నెంబర్ 8ని సవరించాలి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని అన్నారు మూడు నెలల పిఆర్సి మెనూ టీచర్కు 11 నెలల ఏరియర్స్ రిటైర్మెంట్ అయిన వాళ్లకు పది నెలల సీబీఈ బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు జిల్లాలో అంగన్వాడీ టీచర్లతో పాటు ఆయముల పోస్టులు భర్తీ చేయాలని అన్నారు ఇప్పటికీ ఒంటె గ్యాసు బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు వెంటనే నిధులు విడుదల చేసి అంగన్వాడీ టీచర్లను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు . ఈ మహాసభలో భాగంగా మహేశ్వరం ప్రాజెక్ట్ కమిటీ వేసుకున్నారు ప్రాజెక్టు అధ్యక్షులుగా లక్ష్మీ ,ప్రధాన కార్యదర్శిగా సుమతి,. కోశాధికారిగా తేజ గారు ఉపాధ్యక్షురాలుగా యశోద మంజుల రాధిక అంగన్వాడీ టీచర్లు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సిఐటి మండల నాయకులు శేఖర్ అంగన్వాడి టీచర్లు యాదమ్మ పుష్పలత సరస్వతి శోభ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ చరిత్రలో వీర వనిత చాకలి ఐలమ్మ

**తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ నేటి తరం యువతకు ఆదర్శం**

**మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్**



**మొయినాబాద్ :సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి )** గడిలపై గలమెత్తిన తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నంది పలికి మహిళా చైతన్యానికి ప్రత్యేకంగా నిలిచి చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మండల ఉపాధ్యక్షులు పెండాల శ్రీనివాస్ అన్నారు, భూమి కోసం గుత్తి కోసం విముక్తి కోసం తాగిన పోరులో చాకలి ఐలమ్మ వీర వనితగా చరిత్రలు నిలుస్తుందని పలువురు వ్యక్తులు కొనియాడారు, చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా బుధవారం మొయినాబాద్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ ఫోటోకి మండల అధ్యక్షుడు పెండ్యాల వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, రజక అభివృద్ధి సంస్థ చేవెళ్ల నియోజకవర్గం యువసేన అధ్యక్షులు అరవింద్ రజక,జనరల్ సెక్రెటరీ చాకలి విక్రమ్, పెండ్యాల రఘు, చాకలి యాదయ్య, చాకలి నవీన్, చాకలి మల్లేష్, చాకలి బిక్షపతి, చాకలి కుమార్,

# రాష్ట్రంలో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

**ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుని ఆశీర్వాదం ఉండాలి**

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- మైలార్దేవుపల్లి లోని దుర్గ కన్వెన్షన్ లో రాజేంద్రనగర్ మండలం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

**పాల్గొని సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట చేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి లోని దుర్గ కన్వెన్షన్ లో నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఉపాద్యాయుల ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి ఉండాల్సిందేనని ఆయన అన్నారు. ఉద యం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల పాఠశాలలో విద్యార్థుల భవితనే పరమావధిగా ఉపాద్యాయులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. విద్యార్థులకు సన్న బియ్యం భోజనం అందించడంతో పాటు ప్రభుత్వం కావలసిన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేసిందన్నారు. చిన్న, చిన్న గదులలో ఉండే పద్మశాలిపురం, గణేష్ నగర్, మైలార్దేవ్పల్లి , శివరాంపల్లి తదితర ప్రభుత్వ పాఠశాలు తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఊహించని విధంగా విశాల తరగతి గదులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలోకు దీలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనందిస్తుండడం సంతోషకరంగా ఉందన్నారు. ఉపాద్యాయులు అంటే తనకు ఎంతో గౌరవ మని,ప్రతి ఒక్కరూ చదువు చెప్పే గురువుల ఆశీర్వాదం పొందాలని అన్నారు. రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ మండల పరిధిలో 89 వేల మంది విద్యార్యలకు ఈ ఏడాది విద్యాబుశక్తులు చెబుతున్నానున్నారు. మండల పరిధిలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహసలు కూడా ప్రభుత్వ నిబంధనలు అమసరించి విద్యావ్యాప్తికి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. 750 మంది ఉపాధ్యాయులు ఉండగా వారిలో 35 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. వారితో పాటు మిగతావారు కూడా నిష్ణాతులైన ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాద్యాయ సంఘం అధ్యక్షుడు హనుమంతరావు, రంగారెడ్డి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు గోపాల్, నా యక్ గెజిటెడ్ హెడ్ మాస్టర్లు సుగుణ, బుక్య శ్రీను నాయర్. ఝాన్సీ, శ్రీలత, చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ మాస్టర్ రవి కుమార్, వివిధ ఉపాద్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు సుదర్శన్, వెంకటయ్య, మహేశ్వర్, వెంకటప్ప, బాల క్రిష్ట, రహమాన్, మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రతినిధులు ప్రభాకరాచారి, శ్రావణ్ కుమార్, రజనీకాంత్, మల్లెల శ్రీనివాస్ రెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సత్కార సమావేశం

**- ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి రాజేంద్ర కుమార్**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక బెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ అవార్డు గ్రహీత ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్లేష్ కి హైద్రాబాద్ జిల్లా టి. జి. వో సంఘం సన్మానం ఖైరతాబాద్ డిగ్రీ కళాశాల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి రాజేంద్ర కుమార్, హైదరాబాద్ జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంయుక్త సత్కార సమావేశంలో హైదరాబాద్ జిల్లా తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్ అధ్యక్షులు ఎం. బి. కృష్ణ యాదవ్,జిల్లా సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక బెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ అవార్డు గ్రహీత కళాశాల మల్లేష్ ని శాలువతో సన్మానించడం జరిగినది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పిడి మల్లేష్ విద్యార్థులకు అతి తక్కువ సమయంలో మంచి తర్ఫియత్ ఇచ్చి విద్యార్థులను యూనివర్సిటీ లెవెల్, స్టేట్ లెవెల్, నేషనల్ లెవెల్ స్థాయికి తీసుకువెళ్ళి, 20కి పైగా గోల్డ్ మెడల్స్, 10కి పైగా సిల్వర్ మెడల్స్, 10 బ్రాంజ్ మెడల్స్ తీసుకువచ్చి, విద్యార్థులను బాక్సింగ్, టైక్వాండో, ఊసు, ఫుట్ బాల్, కోకో, అథ్లెటిక్స్, షూటింగ్,చెస్ క్రీడాలలో కూడా జాతీయస్థాయికి తీసుకువెళ్ళి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చాడని అభినందించారు. హైదరాబాద్ జిల్లా టి. జి. ఓ అధ్యక్షులు ఎం. బి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ... చాలా చిన్న వయసులోనే మంచి పేరు తెచ్చుకొని క్రీడా కారులకు మంచి



ట్రైనింగ్ ఇస్తూ ఇటు కాలేజ్ కు అటు విద్యార్థులకు మంచి పేరు తెస్తున్న మల్లేష్ ఇంకా జాతీయస్థాయిలో ఉన్నత స్థాయిలోకి ఎదగాలని అభినందించారు. ఇది కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ కొత్త విద్యాసాగర్, వైస్ ప్రిన్సిపల్ నవీన్ చందర్ రాజు, సి. ఓ. ఈ డాక్టర్ శ్రీనివాస్, ప్రొఫెసర్ చంద్రయ్య ప్రసాద్ విజయకుమార్, డాక్టర్ సుదర్శన్ డాక్టర్ యాదగిరి, డాక్టర్ గిరి, నాన్ టీచింగ్ స్టాఫ్ నర్సింగ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పందుల నిర్మూలనకై గ్రామ సభ

**- పందుల్ని పూర్తిగా నిర్మూలించాలని సభలో తీర్మాణం**

**యాచారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** మలిన వ్యర్థాలతో నిత్యం సంచరించే పందులతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతోపాటు పందుల సంచారంతో తమ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని తరచూ ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. నందివనపర్తిలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతకు అవరోధంగా మారిన పందుల్ని నిర్మూలించాలన్న ఉద్దేశంతో గ్రామ సభ నిర్వహించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఇదివరకే పోలీసుల సహకారంతో పందుల్ని బంధించి దూర ప్రాంతాలకు తరలించారని అయినా పరిస్థితి మళ్లీ యధావిధిగానే కొనసాగుతుందన్నారు. గ్రామంలో నుంచి పందుల్ని పూర్తిగా నిర్మూలించడానికి 5 రోజుల్లో పందుల్ని తరలించాలని పందుల పెంపకం దారులకు ఇదివరకే నోటీసులు జారీ చేశామని అయినా వారిలో స్పందన లేదన్నారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో ఇకపై పందులు కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. పందులు సంచరిస్తే కేసులు పెట్టడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్ర శ్రీశైలం, ముచ్చర్ల యాదగిరి, కరోబార్ నూకం మహేందర్ పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దు**

**కక్షకారుణ్యాలతో ఏమి సాధించలేము**

**లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం**

**-శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్**




**శామీర్ పేట్, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి)** జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండీ 13తేదీ వరకు మేడ్చల్ కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలనే దిశగా పోలీస్ సిబ్బందికీ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రాజీకి అనుకూలమైన సివిల్, క్రిమినల్, తదితర కేసులను ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చున్నారు. లోక్ అదాలత్‌తో విలువైన సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్న విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ప్రశాంతమైన జీవితం గడిపేందుకు కేసులు అవరోధంగా మారతున్న విషయాన్ని వివరించాలన్నారు. రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి జీఎస్టీ స్లాబ్ ల హేతుబద్ధీకరించినందుకు కృతజ్ఞతలు

**- సోమ ఆనంద్ కుమార్**




**సికింద్రాబాద్ / కంటోన్మెంట్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జీ 2 ని ప్రారంభించడంలో మరియు జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణలో దార్శనిక నాయకత్వానికి తెలంగాణ అల్యూమినియం యుటెన్సిల్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలుపుతుందని ఆ సంఘం అధ్యక్షులు సోమ ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ లో సంఘం కార్యదర్శి రమేష్ అగర్వాల్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జీఎస్టీ సంస్కరణలతో పేదలపై భారాన్ని తగ్గించిన గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీకి హృదయపూర్వక కృతజ్ఞతలనీ, ఈ కీలకమైన సంస్కరణ వ్యాపారాన్ని సులభతరం చేయడం, పారదర్శకత మరియు సమ్మిళిత ఆర్థిక వృద్ధి వైపు ఒక ప్రధాన అడుగును సూచిస్తుందని, ఇది వికాసిత్ భారత్ 2047 జీఎస్టీ 2 దార్శనికతకు అనుగుణంగా అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్ భారత్ పునాదిని మరింత బలోపేతం చేస్తుందని వివరించారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభించిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత వెంకటరమణ నాయకులు మాధవరం జగదీశ్వర్ రావు, మాధవరం రామారావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర భోజనానికి 'సంప్రద' చిరునామా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**-గచ్చిబౌలిలో 'సంప్రద మల్టీక్యూజిన్ రెస్టారెంట్' ప్రారంభం**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ఆరోగ్యకర భోజనానికి సంప్రద చిరునామాగా నిలుస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గచ్చిబౌలిలోని వినాయక నగర్లో ఏర్పాటు చేసిన సంప్రద మల్టీక్యూజిన్ రెస్టారెంట్'ను చేవెళ్ళ లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తిరుపతిలో ప్రారంభమైన ఈ సంప్రద ప్రయాణం.. ఇప్పుడు అనేక నగరాల్లో శాఖలతో విస్తరించిందన్నారు. హైదరాబాద్‌లో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రుచికరమైన శాకాహార, మాంసాహార వంటకాలకు ఎంతో పేరు పొందిందన్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో కూడా మంచి పేరు సంపాదించిందన్నారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ రుచికరమైన, పోషకాహార భోజనాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ళ లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న యువత బర్గర్లు, పిజ్జాలు వంటి ఫాస్ట్‌ఫుడ్స్‌ను ఆస్వాదిస్తున్నారన్నారు. నెమ్మదిగా శరీరానికి హాని చేసే పదార్థాలు ఇవన్నారు. అందుకే మన సంప్రదాయ రుచుల ఆధారంగా.. ఆరోగ్యానికి మేలు చేసే ఆహార ఎంపికలు రావడం ఎంతో స్వాగతించదగిన విషయం అన్నారు. ఈ రెస్టారెంట్ ఆహారాన్ని రుచి చూశానన్నారు. నిజంగా ఎంతో రుచిగా ఉన్నాయన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో పిజ్జాలు, బర్గర్లు మానేశానన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకుంటున్నానని చెప్పారు. ఆహారపు అలవాట్లు మార్చుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా సంప్రద మల్టీక్యూజిన్ రెస్టారెంట్ డైరెక్టర్ నాగ భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తిరుపతి, ఇతర ప్రాంతాల్లో మా వంటకాల రుచితో ప్రజల హృదయాలను గెలుచుకున్నామని చెప్పారు. హైదరాబాద్ ప్రజలకు మా రుచులు అందించాలని ఆశపడుతున్నామని చెప్పారు. సంప్రదలో మన అమ్మమ్మ ఎంతో ప్రేమగా వండినట్టు ఉండే సంప్రదాయ తెలుగు వంటకాలను వడ్డిస్తున్నామని తెలిపారు. మీరు ఎప్పుడూ ఇష్టపడే రుచి ఇప్పుడు అదే ఆత్మీయ అనుభవం హైదరాబాద్‌లోనూ లభిస్తుందన్నారు. ఈ రెస్టారెంట్ 5000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. నాలుగో అంతస్తులో 220 సీట్ల సామర్థ్యంతో కలదన్నారు. కాంటినెంటల్, చైనీస్ వంటకాలతో పాటు నెల్లూరు చేపల పులుసు, భీమవరం రొయ్యల వేపుడు వంటి దక్షిణ భారతీయ సంప్రదాయ వంటకాలను ప్రతిబింబించేలా దీనిని రూపొందించామన్నారు. స్నేహితులతో గడపడానికి, అర్ధరాత్రి ఆకలి తీర్చుకోవడానికి, వీకెండ్‌లో ప్రత్యేకంగా తినడానికి ఇది సరైన స్థలం అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, గచ్చిబౌలి జీహెచ్ఎంసీ కార్పొరేటర్ వీ గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ రాజ్ అధ్యక్షుడు పసునూరి నరేంద్ర, సంప్రద మల్టీక్యూజిన్ రెస్టారెంట్ డైరెక్టర్ దయాకర్ బాబు సింగం తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్**

**- ఎస్ఎఫ్ఐ వివిధ కళాశాలల నూతన కమిటీ ఎన్నిక**



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యులు మాల చందు అధ్యక్షతన వివిధ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరన్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు నాన్న ఇబ్బందులు పడుతున్నారని సర్టిఫికెట్ల కోసం విద్యార్థులను కళాశాల యాజమాన్యం తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వివిధ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. వివేకానంద జూనియర్ కళాశాల అధ్యక్షునిగా మణికంఠ కార్యదర్శిగా చరణ్ ఉపాధ్యక్షులుగా రామ్ అవినాష్ బాలరాజు హర్ష సహాయ కార్యదర్శిగా వరుణ్ భాను శ్రీకాంత్ వెంకటేష్ వినయ్ వంశీ వరుణ్ మధుసూదన్ శివలతోపాటు 20 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. డిగ్రీ కళాశాల అధ్యక్షునిగా వేణు యాదవ్, కార్యదర్శులు అల్తాఫ్ ఉపాధ్యక్షుడిగా తరుణ్ హరీష్ ప్రదీప్ సహాయ కార్యదర్శిగా విజయ్ భరత్ శేఖర్ వంశీ ధనుష్ లతో 16 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై బదిలీ అయిన వైస్ ప్రిన్సిపాల్ కు ఆత్మీయ వీడ్కోలు పలికిన

**- మహేశ్వరం ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్**

**మహేశ్వరం, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో వైస్ ప్రిన్సిపాల్ గా సేవలందించిన డాక్టర్ చందన ప్రిన్సిపాల్ గా పదోన్నతిపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్ పల్లికి బదిలీ ఐన సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ గారి అధ్యక్షతన స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఫర్హాత్ నాజ్నీన్ అధ్వర్యంలోఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్. డాక్టర్ జహెదా బేగం సమన్వయకర్తగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ మనతో కలిసి కష్టపడి పనిచేసిన సహచరురాలు పదోన్నతితో బదిలీ అవుతున్న ఈ సందర్భంలో మనసు బరువెక్కుతోందనీ, ఆమె కృషి, నిజాయితీ, నిబద్ధత ఎల్లప్పుడూ మనందరికీ ప్రేరణగా నిలిచాయనీ. ఆమె స్వయంకృషితో ఈ స్థాయికి చేరుకోవడం మా అందరికీ గర్వకారణం అనీ, చిన్నవయసులోనే అత్యున్నత పదోన్నతిని సాధించిన ఆమెను చూసి గర్వపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంలో డాక్టర్ చందన మాట్లాడుతూ "ఈ కళాశాల నాకు ఎంతో ఇచ్చింది. చిన్ననాటి నుంచి అమ్మ నాన్నల ప్రేరణతో, ఎంత కష్టపడి ఈ స్థాయికి వచ్చానో చెప్పుకుంటూ, నా విజయాలలో మా ప్రిన్సిపాల్ , సహచరులు, విద్యార్థుల పాత్ర ఎంతో ఉంది" అని భావోద్వేగంతో పంచుకున్నారు. పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తమ అనుభవాలను పంచుకుంటూ ఆమె అందరికీ ఎంతో ప్రియమైనవారైనారని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో పదోన్నతులు, విజయాలు ఆమె దారిలో రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామనీ, వీడ్కోలు బాధాకరంగా ఉందనీ కళాశాల సహచరులు మాత్రమే కాదు, విద్యార్థులు కూడా కన్నీరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి రెడ్డి , ఎసిఓ శ్రీదేవి, డా. గోపాల్, చెన్నోజీ, డాక్టర్ ఉపేందర్, నరేందరెడ్డి, రవళిక, కుమార్, సునీత, సన్నీ, సురేష్ పాల్గొన్నారు



# ఆల్విన్ కాలనీలోని కాలి స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నం



**-స్థానిక ప్రజల ఫిర్యాదుతో స్పందించిన హైడ్రా**
**-భారీ బందోబస్తు మధ్యప్రభుత్వస్థలం చుట్టూ కంచే నిర్మించిన హైడ్రా**
**-హర్షం వ్యక్తం చేసిన స్థానిక సంక్షేమ సంఘం నాయకులు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలని సెకండ్ ఫేస్ లో హైడ్రాధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వేట సాగించారు. కూకట్ పల్లి మండలం ఆల్విన్ కాలని లాస్ట్ బస్టాప్ లో ఉన్న సర్వే నంబర్ 276 లోని రెండు ఎకరాల ముప్పై ఆరు గుంటల కాళి స్థలం కబ్జాకు గురవుతుందని, సంక్షేమ సంఘం ఫిర్యాదుతో కాళీ స్థలం చుట్టూ హైడ్రా ఇన్స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తుతో వచ్చిన హైడ్రా సిబ్బంది కోర్టు వివాదంలో ఉన్న కాళీ స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, స్థలం ఖాళీ గా ఉండటంతో అక్రమ పార్కింగ్ కు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారిపోయిందని పలు మార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఈ స్తలం కోర్టు వివాదంలో ఉందని, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో హైడ్రా అధికారులను ఆశ్రయించడం వలన అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేస్తున్నారని తెలిపిన సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు.

# నిజాం నిరంకుశ పాలనపై మొదటిసారి కత్తి దుివ్విన మహిళ చాకలి ఐలమ్మ




**బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది**
**టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) :**జనాభా ప్రాతిపదికన బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆమె విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబుల నిరంకుశ పాలన మీద ఝాన్సీ లక్ష్మీబాయిలా కత్తి ఎత్తిన మొదటి మహిళ ఐలమ్మ అన్నారు. బీసీలకు రైతులకు ఆమె అండగా నిలబడ్డారన్నారు. ఐలమ్మ వర్ధంతిని స్వయంగా ప్రభుత్వమే నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఆమె పేరు మీద యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఆమెకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ ఏం సి చైర్మన్ పుష్ప రెడ్డి, ధోబి ఘాట్ ప్రెసిడెంట్ యాదగిరి, మూసపేట్ డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, చున్నుపాశ, నయీమ్, ప్రకాష్ ముదిరాజ్, నరసింహ యాదవ్, సచిన్, రఘుపతి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటన్ని, మత రంగు పుస్తున్న మతోన్మాదలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారు



**-సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం**

**బాలానగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) :**సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దిల్కుష్ నగర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవల సందర్భంగా చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఈ సత్యం హాజరై మాట్లాడుతూ సాయుధ పోరాటా చరిత్రను మతోన్మాద పార్టీ మతకోణంలో చూస్తూ మత రంగ పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని ప్రజలు తగిన బుద్ధి మతోన్మాదులకు చెప్పాలని అన్నారు. ఈ సాయిధ పోరాటంలో పాత్రలేని మతోన్మాదులు, మతకోణంలో చూస్తూ వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. సాయుధ పోరాటం 1946లో ప్రారంభమై స్వాతంత్రం అనంతరం 1951 వం-కు సాయుధ పోరాటం జరిగిందని, ఈ చరిత్ర వాస్తవమని ఇలాంటి చరిత్రను వక్రీకరిస్తే తగిన బుద్ధి తప్పకుండా చెప్తామని అన్నారు. మతరంగు పూలుస్తూ రాజకీయ పబ్బం కోసం ఇలా వివరించడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. జానప నేని ప్రతాప్ రెడ్డి, ఇసునూరి రామచంద్ర రెడ్డి అరాచకాల కు వ్యతిరేకం గా వెట్టి చాకరికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కాలవాలని 10లక్షల ఎకరాలను భాస్వాముల నుండి స్వాధీనం చేసుకోని పేద ప్రజలకు పంపిణీ చేసింది ఎర్ర జెండానే అని అన్నారు. ఐదు సంవత్సరాల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఐదు సంవత్సరాలు జరిగితే నైజాం ప్రభుత్వం చేతిలో మరణించింది 1500 మంది అయితే సర్దార్ వల్లభాయ్ పటేల్ మిలిటరీ చేతిలో 2500 మంది కమ్యూనిస్టు నాయకులు పేద ప్రజలని కాల్చి చంపేశారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యం నైజాం సర్కార్ ని ఓడిస్తే ఆ నైజాం రాజుకి రాజు ప్రముఖ్ (ప్రస్తుతం ఉన్నా గవర్నర్ లాగ) బిరుదు ఎందుకు ఇచ్చింది. అంటే విలీనం అయినట్లే గా చరిత్ర తెలవకుండా, చరిత్ర గురించి మాట్లాడడం మతోన్మాద బిజెపికి ప్రజలు తరిమి, తరిమి కొట్టె రోజు లు వచ్చాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ విజయ, మాధవి లత, నవీన గీత, సువర్ణ, పద్మ,జెరినా, రెహానా, మబ్జాన్, సునీత, నూర్జహాన్, చాన్ బేగం, రమాదేవి, చిన్నమ్మ, ధనుజ, ఆంజనేయులు పాల్గొన్నారు.

# సంప్రద రెస్టారెంట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ ఇందిరా నగర్ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సంప్రద రెస్టారెంట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. యాజమానులు భరత్ కుమార్ రెడ్డి,దయాకర్ బాబు లకు శుభాకాంక్షలు తెలియజేసి వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని వారు కోరుకున్నారు. ఈ రెస్టారెంట్ మూడు పువ్వులు ఆరు కాయలుగా అంచలంచలుగా ఎదిగి మరెన్నో బ్రాంచ్ లను ప్రారంభించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,గోపాల్ యాదవ్,రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రదర్శన



**యాచారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఎంపీటీసీ/జడ్పీటీసీ 2025 ఎన్నికల నేపథ్యంలో ముసాయిదా ఓటరు తుది జాబితాలను, పోలింగ్ కేంద్రాల తుది జాబితాలను మండల పరిషత్ కార్యాలయంలోనూ అన్ని గ్రామపంచాయతీల కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ఓటర్ల సౌకర్యార్థమై అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో రాధారాణి చెప్పారు. ఆయా గ్రామ పంచాయతీల్లోని ఓటర్లంతా వివరాలను పరిశీలించుకోవాలని కోరారు. ఈనెల 6న ఓటర్ జాబితాల ప్రదర్శనతో పాటు మార్పుల కోసం ఈనెల 6 వరకు అభ్యంతరాలు స్వీకరించామని అలాగే అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు జాబితాల విషయమై ఈనెల 8న సమావేశం నిర్వహించామన్నారు. అనంతరం తుది జాబితాలను బుధవారం నోటిసు బోర్డుల్లో ప్రదర్శనకు ఉంచినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరిండెంట్ శైలజ గ్రామపంచాయతీల కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ విశ్వకర్మ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి. యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరుకావాలని విశ్వకర్మ సహకార సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నరసింహ చారి, ఉపాధ్యక్షులు సాంబమూర్తి, సహాయ కార్యదర్శి బ్రహ్మాచారి, కోశాధికారి సాయికుమార్, సభ్యుల గిరి బాబు మరియు తదితరులు పాల్గొన్నారు

## కూకట్ పల్లి నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కలిసిన బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. అదేవిధంగా రాబోయే బతుకమ్మ పండుగ, దసరా పండుగకు కావాల్సిన ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక చవితి నిమజ్జనానికి సకల సౌకర్యాలతో, శాంతియుతంగా జరిగినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పోరేటర్ మందడి శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా వసంత నగర్, 5వ ఫేస్, 6వ ఫేస్ నందు పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం వార్డ్ ఆఫీస్ మరమ్మతులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో కెసిఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని దాదాపు 80 శాతం పనులు పూర్తి చేసుకోగలిగామని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మహిళనాయకులు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గారి 40వ వర్ధంతి

### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




ఎల్బీనగర్ చింతలకుం టలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆమె 40వ వర్ధంతి ఘటంగా నిర్వహించినా సందర్భ ంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో ఒక గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతన బాధ్యతలు చేపట్టిన మాజీ బోర నర్సయ్య గౌడ్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రైతాంగంపై జరిగిన అన్యాయాలకు, జమీందారీ అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తి పోరాడిన ఒక సాధారణ మహిళ ఎలా ప్రజలకి ప్రేరణగా మారగలదో ఐలమ్మ జీవితమే నిదర్శనమని చెప్పారు. ఆమె త్యాగాలు, పోరాటం ఈ తరం యువతకు,ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో వీరనారుల పాత్ర మరువలేనిదని, చాకలి ఐలమ్మ వంటి మహనీయుల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరును మరింతగా ప్రజల్లో నిలిపేలా సాంస్కృతిక, విద్యా రంగాల్లో కార్యక్రమాలు చేపట్టాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,డివిజన్ల అధ్యక్షులు, మోర్చాలా అధ్యక్షులు మరయు కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

- నిజాం నిరంకుశ పాలనకు దొరల పెత్తనానిక
వ్యతిరేకంగా వీర వనిత చాకలి ఐలమ్మ
-కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిరంతరం అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం అని కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శేరి సతీష్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె కేవలం ఒక వ్యక్తి కాదు, నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటానికి ప్రతీక. ఆమె ధైర్యసాహసాలు, పోరాట పటిమ తరతరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. 1940ల కాలంలో దొరల అరాచకాలకు వ్యతిరేకంగా నిలబడడం అనేది సామాన్య విషయం కాదన్నారు. అప్పుడు ఆమె చూపిన తెగువ, పోరాట స్ఫూర్తిని మనమంతా స్మరించుకోవాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకురాలిగా, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పోషించిన పాత్ర అద్భుతం అన్నారు. తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవడానికి, ధాన్యాన్ని దొర దోచుకోకుండా ఆమె చేసిన తిరుగుబాటు తెలంగాణ ప్రజల పోరాటాలకు ఊపిరిపోసిందన్నారు. ఈ పోరాటం తెలంగాణ ప్రజల్లో ఒక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు. చాకలి ఐలమ్మ జీవితం మనకు ఒక సందేశాన్ని ఇస్తుందని, అన్యాయం జరిగినప్పుడు, అణచివేత ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ పోరాడాలని సూచించారు. ఆమె పోరాట స్ఫూర్తిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక ఆమె వంటి వీర వనితల త్యాగాలు ఉన్నాయని, వారి ఆశయాలను మనం కొనసాగించాలని కోరారు. ఆమె స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడడానికి మనం సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

# ఆదర్శంగా, ఆధునికంగా అత్తాపూర్ ధోబి ఘాట్

- రజకులకు ఉపాధి కేంద్రంగా అభివృద్ధికి కృషి
- చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్
- అత్తాపూర్ లో శ్రీరామ వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మితమైన రజక భవన్ ను ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** అత్తాపూర్ తాళ్లకుంట వద్ద ఉన్న ధోబి ఘాటును ఆధునిక హంగులతో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శ్రీరామ వాషర్ మెన్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లో నిర్మితమైన రజక భవన్ ను బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,షాద్ నగర్ ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్ సొసైటీ అధ్యక్షుడు నర్సింగ్ రావుతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తాళ్లకుంట ఒడ్డున రజకులకు ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల భూమి పూర్తిగా రజకుల ప్రయోజనాల కోసమే ఉపయోగించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. కుంట పోను మిగిలిన రెండు ఎకరాల స్థలంలో రజకులంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడానికి ఆధునిక తరహా సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. సామాజికంగా , ఆర్థికంగా అణగారిన రజకులు ఒకవైపు ప్రభుత్వ సహాయం పొందుతూనే మరోవైపు ఆధునిక పోకడలను అందిపుచ్చుకొని నిరంతరం శ్రమిస్తూ ఉన్నత స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు. భూమికోసం భుక్తి కోసం, దొరలు, నిజాం నవాబుల బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం తెగించి పోరాడిన చాకలి ఐలమ్మను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వాషర్ మెన్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఇతర నాయకులు అధికారుల సహకారంతో 20 లక్షల రూపాయల వ్యయంతో రజక భవన్ ను నిర్మించినట్టు వివరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యేలకు నివేదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కొండమీది హరినాథ్, శ్రీరామ వాషర్మెంట్ కో–ఆపరేటివ్ సొసైటీ నాయకులు అశోక్, శంకర్, సుధాకర్, ఎర్ర మహేష్,స్థానిక నాయకులు కొలను సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి,కొమరయ్య, పెంటా రెడ్డి, సాబాదా విజయ్, సులిగ వెంకటేష్, సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు రమేష్ మంజల్కర్ ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్ మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు.. నూతనంగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూరాష్ట్రంలో వడ్డెర సంక్షేమ సంఘానికి నిరంతరం పనిచేస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని కోరారు..వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు..ఈ కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, పెద్ద తిమ్మయ్య, డాన్ శీను, గోపాల్, హనుమయ్య పాటు వడ్డే సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారుల తనిఖీలు

## బ్యాంకాక్ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల అరెస్ట్

## వారి వద్ద నుండి 14 విదేశీ బల్లులు స్వాధీనం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** విదేశాల నుండి విదేశీ బల్లులను విమానంలో అక్రమంగా తరలిస్తుండగా ఇద్దరు ప్రయాణికులను ఎయిర్పోర్ట్ అధికారులు అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం తమిళనాడుకు చెందిన సతీష్ బాబు, కేరళకు చెందిన కన్నప్ప శరవన్ అనే ఇద్దరు ప్రయాణికులు బ్యాంకాక్ వెళ్లి తిరిగి ఇండిగో (6%జు%-1068) విమానంలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా వీరిద్దరిపై అనుమానం వచ్చి ప్రయాణికులను అదుపులోకి తీసుకొని లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా బ్యాగులో విదేశీ బల్లులు ఉన్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి బల్లి జాతికి చెందిన 4 గ్రీన్ కీలెడ్ లిజర్డ్స్, 10 గ్రిర్డ్ ఏ రిజర్డ్స్ ను తమ లగేజ్ బ్యాగులో పెట్టుకుని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి, వారి వద్ద నుండి మొత్తం 14 విదేశీ బల్లులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనది

## -దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా

## -దామరగిద్దలో ఘనంగా గురుపూజోత్సవం

## -ఉపాధ్యాయులను సన్మానించిన మధుసూదన్ గుప్తా



**చేవెళ్ల, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** సమాజంలో విద్యార్థులకు విజ్ఞానం అందించే సమాజ నిర్దేశకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు బాలాజీ మా పాఠశాలలో పనిచేయడం గర్వకారణమన్నారు. అటువంటి ప్రతిభావంతుడైన ఉపాధ్యాయుడు గ్రామ పిల్లలకు బోధించడం అదృష్టమని అభిప్రాయపడ్డారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ పాఠశాలను రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని తన అభిలాష వ్యక్తం చేశారు. దీని కోసం తాను అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్థులు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# ముచ్చింతల్ నుండి పాలమాకుల వెళ్లే రోడ్డును పునర్నిర్మించాలి- ముచ్చింతల్ గ్రామ ప్రజలు

## శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్తుకు వినతి పత్రం అందించిన ముచ్చింతల్ గ్రామ ప్రజలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామం నుండి ఇనాంశరీ మీదుగా పాలమాకుల వెళ్లే పురాతన రోడ్డు భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిని, చెట్లు పెరిగిపోయాయని ఆ రోడ్డును పునర్ నిర్మించాలని కోరుతూ బుధవారం శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ కు వినతిపత్రం అందించిన ముచ్చింతల్ గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచింతల్ నుండి పాలమాకుల వెళ్లేందుకు గత ఎన్నో సంవత్సరాలుగా ఉందని ఇప్పుడు అది నిరుపయోగంగా మారడంతో భారీ వర్షాలకు పూర్తిగా గుంతలు పడి, చెట్లు పేరుకుపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది అన్నారు. అందువలన గ్రామంలోని రైతులు పాలమాకుల ప్రతి శుక్రవారం నిర్వహించే సంతకు వెళ్లి కూరగాయలు అమ్ముకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా యువకులు గ్రామ ప్రజలు గ్రామంలోకి రావడానికి పాలమాకుల నుండి బైపాస్ రోడ్ లో రావాలంటే రాంగ్ రూట్ లో రావాల్సి వస్తుందని, రాంగ్ రూట్లో రావడం వల్ల ఎంతోమందికి రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. కావున ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా ఉండేలా ముచింతల్ నుండి ఇనాంశరీ మీదుగా పాలమాకుల వెళ్లే పురాతన రోడ్డును పునర్నిర్మానం చేపట్టి గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కత్తుల జనార్దన్, కత్తుల భాస్కర్, కత్తుల సత్తిపండు, మహమ్మద్, కత్తుల యాదయ్య, కత్తుల సామిల్, కత్తుల నరసింహ, కొడిచర్ల యాదయ్య, కత్తుల నవీన్, జొన్నాడ ప్రశాంత్, జొన్నాడ కుమార్, కత్తుల ప్రవీణ్, కత్తుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారుల తనిఖీలు

## బ్యాంకాక్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వచ్చిన ప్రయాణికుడు సయ్యద్ రిజ్వీ అరెస్ట్

## ప్రయాణికుడి వద్ద నుండి 14 కోట్ల విలువ చేసే 13.9 కిలోల గంజాయి స్వాధీనం




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుండి అక్రమంగా గంజాయి తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. శంషాబాద్ విమానాశ్రయంలో కష్టం సాధికారవ తనిఖీలు నిర్వహిస్తున్నగా బ్యాంకాక్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వచ్చిన హైదరాబాద్ కు చెందిన సయ్యద్ రిజ్వీపై అనుమానం వచ్చి అతనితో పాటు అతని లగేజీ బ్యాగును తనిఖీలు నిర్వహించగా అతని లగేజ్ బ్యాగులో గంజాయి ఉన్నట్లు కష్టం అధికారులు గుర్తించారు అతని పూర్తిస్థాయిలో అదుపులోకి తీసుకొని విచారించి అతని బ్యాగులో నుండి 14 కోట్ల విలువ చేసే 13.9 కిలోల (హైడ్రోపోనిక్) గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసే డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా కట్టడికి ప్రయత్నిస్తున్నప్పటికీ రాష్ట్రంలో తరచూ గంజాయి డ్రాప్ దంతాలు వెలుగు చూస్తున్న తీరు సమస్య తీవ్రతను చాటుతుందన్నారు. ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్ లో 12 కోట్ల డ్రగ్స్ పట్టుకోవడం చూస్తే రాష్ట్రంలో ప్రభుత్వం మరింత భద్రత పెంచి గంజాయి డ్రగ్స్ అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# భూమికోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం

## -శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్

## శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పూలమాలలు అర్పించిన మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన బడుగు వర్గాల వీర యోధురాలు చాకలి ఐలమ్మ అని శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ దిధ్యాల జయమ్మ శ్రీనివాస్. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1939 నుంచి 1948 వరకు జరిగిన సాయుధ పోరాటంలో పడుకో వర్గాల పోరాటం ఒక చరిత్ర సృష్టించిందని అన్నారు. అందులో సాకలి ఐలమ్మ పాత్ర చాలా కీలకమని ప్రశంసించారు. పన్నుల పేరిట తాను పండించిన పంటను కోసుకునేందుకు వచ్చిన దొరలను చేతికి అందిన ఆయుధాలతో తరిమికొట్టిన ఘనత ఆమెదని ప్రశంసించారు. మహిళలకే కాదు ప్రతి ఒక్కరికి ఆమె పోరాటం ఆదర్శమని అన్నారు. అనిర్వచనీయమైన పోరాట తత్వానికి చాకలి ఐలమ్మ ఒక దిక్సూచి అని అన్నారు. ఆమె పోరాటం, ధైర్య సాహసాలు నేటి మహిళలకు ఆదర్శం కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆమె మార్గంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, నరసింహ, రాజు, అంజయ్య, గౌతమ్, నరేష్, శేఖర్, కుమార్, చెన్నకేశవ, మహేష్, రాములు,రవి, ఆజం,ఆంజనేయులు, సిద్ధార్థ, రమేష్, మహిపాల్, చైతన్య, లక్ష్మయ్య, జంగయ్య, నరసింహ, సాయిబాబా, రాఘవేందర్, వంశీ, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలి

### :ఏబివిపి పరిగి నగర కార్యదర్శి గణేష్ నాయక్



ఏబివిపి పరిగి ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న 8300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబివిపి పరిగి నగర కార్యదర్శి ఎన్. గణేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 8300కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందవి అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు వున్న సమస్యల పై ధర్నా చేస్తున్న ఏబివిపి నగర కార్యదర్శిని పోలీసులు అరెస్ట్ స్టేషన్ కు తీసుకుని వెళ్ళడంతో విద్యారులు తమ నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పరిగి నగర ఉప అధ్యక్షులు, సాయిచరణ్, సంయుక్త కార్యదర్శిలు మహేష్, ఎస్ఎఫ్డి గోపాల్, సాయి తేజ, ఎస్ఎఫ్ఎస్ ఆల్తాఫ్, నాగేష్, హాస్టల్ కన్వీనర్ కార్తీక్, సోషల్ మీడియా నవీన్, సాగర్, అజయ్, ఖేల్ మణికంఠ, మల్లేష్, మురళి నగర కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది,

### - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శివకుమార్,

**యాలాల్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ... యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు గతంలో యాలాల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా బిజెపి నాయకులు బాలేశ్వర గుప్తా ఉన్న సమయంలో రైతులకు యూరియా కొడతా లేకుండా చూడడం జరిగిందని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన సన్న వడ్ల కు బోనాస్ ఇస్తామని ఇప్పటి కూడా ఇవ్వలేదన్నారు. యూరియా విషయంలో యూరియా సరఫరా విషయంలో బిజెపి పై నెట్టడం సరికాదని సూచించారు. అనంతరం బిజెపి వికారాబాద్ జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ మాట్లాడుతూ.... బాలేశ్వర్ గుప్తా పి,ఎ,సి,ఎస్ చైర్మన్ ఉన్నప్పుడు 43 లారీల యూరియాను యాలల మండలానికి తీసుకొచ్చి రైతులకు ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. ఆ విధంగా చేసిన సమయంలో ఆయనపై లేనిపోని ఆరోపణలు చేసి విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టినప్పటికీ నిజాయితీ అనేది బయటపడటం రైతుల కోసం మంచి పని చేశారని హితాబు పలికినట్లు వారు తెలిపారు. ఇప్పుడున్న సొసైటీ



చైర్మన్ ఎందుకు యూరియాను ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వము నాయకులు రైతుల విషయంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కిషన్ నాయక్, బోయిని వెంకటయ్య, మాల శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్మాయి గ్రామానికి ప్రత్యేక బస్సు నడవాలి

### డిపో మేనేజర్ కి వినతిపత్రం అందించిన మాజీఎంపిటిసి కాశప్ప, బోయిని పాండు



**బషీరాబాద్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామం నుండి తాండూర్ ప్రాంతానికి రోజు విద్యార్థులు గ్రామస్తులు వంద మంది వెళుతున్నారు కాబట్టి ఎక్మాయి గ్రామానికి ప్రత్యేక బస్సు నడపాలని తాండూర్ డిపో మేనేజర్ కి బుధవారం రోజు మాజీ ఎంపీటీసీ కాశప్ప, బోయిని పాండు వినతి పత్రం అందించడం జరిగింది, ప్రతిరోజు తాండూర్ టు మైల్వార్ ఎక్మాయి గ్రామం మీద బస్సులు వెళుతున్నాయి కానీ మైల్వార్ ఆ చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు విద్యార్థులు అక్కడి నుండే బస్సు భర్తీ కావడం జరుగుతుంది, ఎక్మాయి విద్యార్థులు గ్రామస్తులు కూర్చోవడానికి స్థలం లేక రోజు నిలబడే తాండూర్ బస్ స్టాప్ వరకు వెళ్తున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే ఆర్టీసీ డిఎంకు ఫోన్ చేసి ఎక్మాయి గ్రామానికి ప్రత్యేక బస్సు నడపాలని చెప్పడం జరిగింది, ఇట్టి విషయంపై ఆర్టీసీ డి ఎం తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పడం జరిగిందని మాజీ ఎంపిటిసి కాశప్ప, తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

### ఎస్ వెంకటేష్ మహారాజ్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు యం రోహిత్ మహారాజ్

**బషీరాబాద్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రములో బుధవారం రోజు ఎస్ వెంకటేష్ మహారాజు నివాసం నందు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెస్ వెంకటేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు యం రోహిత్ మహారాజ్, ఈసందర్భంలో వెంకటేష్ మహరాజ్, యంరోహిత్ మహరాజ్ మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇంకా నిరుపేదలుఎవరైనా ఉంటే వారికి కూడా దశాలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేటట్లు చూస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎస్ వెంకటేష్ మహారాజుకు, ఎం రోహిత్ మహారాజ్ కు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మునీర్, మాజీ వార్డ్ మెంబర్ సిద్దు, ఖాలీద్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేత



**బొంరాస్ పేట సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** బొంరాస్ పేట మండల పరిధిలోని లింగంపల్లి మండల పరిషత్ పాఠశాలలో బుధవారం రోజు తన జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని, మండల పరిధిలోని బురాన్ పూర్ గ్రామానికి చెందిన నరసింహా గౌడ్ (ఉస్మానియా యూనివర్సిటీ ఎల్ఎల్బీ విద్యార్థి ) మండల పరిధిలోని లింగంపల్లి మండల పరిషత్ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ హరి అధ్యక్షతన వహించారు. ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి ఇంచార్జ్ ఎంఈఓ హరిలాల్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే పేదలకు ఇలాంటి చేయూత అందించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్,తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పిఆర్టియు మండల అధ్యక్ష,కార్యదర్శులు అనిల్ కుమార్,శశిధర్,టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్,ఏర్పుమళ్ళ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అమూల్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

### - మూడు రోజులపాటు నియోజకవర్గ వ్యాప్తంగా



**బొంరాస్ పేట సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** మిషన్ భగీరథ డిఈఈ మరియు ఏఈ ఈ లా విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం....కృష్ణ నేటి జలాల గౌరీదేవిపల్లి మిషన్ భగీరథ 11 సబ్స్టేషన్ మరియు 2500 ఉ%మోటార్స్ మెయింటైనేన్స్ పనుల కారణంగా, అనగా నేటి నుండి శనివారం (మూడు రోజులు) వరకు కొడంగల్ %బ్యొ% కి నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడనుంది. కావునా కొడంగల్ పరిధిలో ఉన్న పరిధిలో ఉన్నమండలాలు (కొడంగల్, బొమ్రాస్పేట్, దుద్యాల్, దౌలతాబాద్) పరిధిలోని గ్రామపంచాయతీలు అనుబంధ తండాలకు ,మంచి నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడనుంది. కావున ప్రజలందరూ ఇది గమనించి సహకరించగలరు మనవి.

## ఓటర్ల ముసాయిదా జాబితా నోటీసు బోర్డుపై ప్రదర్శన:



**పరిగి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా జడ్పిటిసి, ఎంపీటీసీ ఓటర్ల ముసాయిదా జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం.ఏ కరీం కార్యాలయ సిబ్బంది తో కలిసి విడుదల చేసి నోటీసు బోర్డులో ప్రదర్శించారు, మండలంలోని ఆయా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ప్రచురించి నోటీసు బోర్డుపై ఉంచారు, పరిగి మండల జడ్పిటిసి, ఎంపీటీసీ11 స్థానాల ఓటరు జాబితా, 56 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, మ్మొత్తం ఓటర్లు 31139 వుండగా పురుషులు 15488 అలాగే స్త్రీ లు 15650, ఇతరులు 1, ఓటర్లు వున్నారని ఎంపీడీవో కరీం తెలిపారు.

## కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బసప్ప**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 10 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. తర్వాత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బసప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత రాష్ట్రపతిగా సేవలందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలను గుర్తించి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టివేత




**బషీరాబాద్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** అక్రమంగాఇసుక తరలిస్తున్న రెండుట్రాక్టర్లనుపట్టివేత బషీరాబాద్ఎస్ఐనుమాన్ అలీ తెలిపినవివరాల ప్రకారంతేదీ10 అర్ధరాత్రి సుమారు 01:30 గంటల సమయంలోరెండు ఇసుక ట్రాక్టర్లు అక్రమంగాఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తాండూర్ మండలం గోనూర్ గ్రామానికి చెందిన నరేష్ పరుశరాములు బషీరాబాద్ కి వస్తుండగా మార్గమధ్యలో కాశీంపూర్ గ్రామం వద్ద పెట్రోలింగ్ విధులలో ఉన్న బషీరాబాద్ పోలీస్ వారు పట్టుకుని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది. ఎస్ఐ విచారించగా వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో అట్టి ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ లపై కేసు నమోదు చెయ్యడం జరిగిందని ఎస్ఐ నుమాన్ అలీ తెలిపారు.

## లోక అదాలత్ లో వివిధ రకాల పెండింగ్ కేసులు పరిష్కరించుకోవాలి

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీఐ.వెంకట్**



**మోమిన్పేట్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా కోర్టులో జాతీయ లోక అదాలత్ లో పెండింగ్ కేసులు పరిష్కరించబడతాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్ పేర్కొన్నారు ఈనెల సెప్టెంబర్ 13న నిర్వహించబడే లోక అదాలత్లో పెండింగ్ కేసులు సరిచేసుకోవాలని సూచించారు మోమిన్ పెట్ మర్పల్లి నవపేట్ మండల ప్రజలకు తెలియజేయునది వివిధ రకాల పెండింగ్ కేసులు సివిల్ వివాదాలు మోటర్ వాహనాల ప్రమాదాల కేసులు కుటుంబ వివాదాలు క్రిమినల్ కేసులు ఇతర రాజు పడదగిన కేసులు పరిష్కార అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశం కలగని అన్నారు ప్రజలు ఈ లోక అదాలత్ అవకాశాన్ని వినియోగించుకొని తమ కేసులను త్వరగా తప్ప ఖర్చుతో పరిష్కరించుకోవాలని తెలిపారు

# మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

**- విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన**

**- బాలికలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు**

**- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు**



**దోమ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి ) :** దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు సమక్షంలో బుధవారం విద్యార్థులకు షీ టీం పనితీరు,ఆన్ లైన్ మోసాలు,1930, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ నర్సింహులు మాట్లాడుతూ.. బాలికలను,మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ,బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా,వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం-181, సీసీ కెమెరాలు,బాల్య వివాహాలు,బాలకార్మిక వ్యవస్థ,కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం,బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన,డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం. 1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, విద్యార్థినులు మరియు షీ టీం సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్

**పరిగి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :**



పరిగి మండలం రంగాపూర్ వద్ద పరిగి నియోజకవర్గ ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి 1 ఎకరా భూమి కేటాయించడం జరిగింది. బుధవారం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్ సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాటు ప్రజాప్రతినిధులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సోదరులు ఎమ్మెల్యే టిఆర్ఆర్ ను ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్ భవన నిర్మాణానికి సహకరిస్తానని అలాగే ముదిరాజ్ సంఘం అభివృద్ధికి నిరంతరం తోడ్పాటును అందిస్తానని అన్నారు. అలాగే ముదిరాజ్ సోదరులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి చేర్చాలని 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముదిరాజ్ సోదరులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి రావడానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ముదిరాజ్ సోదరులను రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో అవకాశం కల్పించామని భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని అన్నారు. బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు కాంగ్రెస్ పార్టీ నిబద్ధతగా ఉందని రాబోయే రోజుల్లో కచ్చితంగా బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతామని తెలిపారు. సమాజంలో ముదిరాజులు అన్ని రంగాల్లో పనిచేస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడుతున్నారని అభినందించారు. ముదిరాజ్ సమాజ అభ్యున్నతికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

**- ఫోర్ వీల్ వాహనాలు ఉన్నవారికి లబ్ధి**

**గ్రామంలో 24 ఇండ్లు మంజూరు చేస్తే రెండు ఇల్లు మాత్రమే మాదిగలకు ఇచ్చారు**

**- అర్హత ఉన్నా మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వరా..**

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామ యువకుడు**




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** గ్రామంలోని నాయకులు కుమ్మక్కై అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టబెడుతున్నారని అర్హత ఉన్న అసలైన నిరుపేదలైన మాదిగలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని బుధవారం ఆ గ్రామ యువకుడు పి. రాజు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా మాదిగలకు రెండు ఇండ్లు మాత్రమే మంజూరు చేసి ఫోర్ వీల్ వాహనాలు ఉన్న వారికి అధిక మొత్తంలో ఇండ్లు మంజూరు చేశారన్నారు. గ్రామంలో సుమారుగా 150 కి పైగా ఎస్సీ మాదిగ కుటుంబాలు నివసిస్తాయి అందులో మెజారిటీగా ఇల్లు లేని వారు, కూలిపోయే స్థితిలో, ఇల్లు కూలిపోయి ఇతరుల ఇండ్లలో కిరాయికి ఉంటున్న వారు, ఉన్నారని అన్నారు. గ్రామంలో అసలైన అర్హులను పక్కన పెట్టి అనరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఇల్లు కట్టకుండా బిల్లులు లేపి ప్రజాధనం లూటీ చేయాలని కొందరు నాయకులు చూస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకుని ఇల్లు కట్టకుండా నాన్చుతూ ఇంకా ఇల్లు కట్టని వారి వివరాలు సేకరించి వారిని అనర్హులుగా ప్రకటించాలన్నారు. అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సామాజిక న్యాయం పాటించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరిగి ఎమ్మెల్యే %@% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఉపాధ్యాయులను సన్మానించి,అ వార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజ అభివృద్ధికి పునాది. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అ-పార రమైనది. ఇటువంటి అవార్డులు ఉపాధ్యాయులను మరింత ఉత్తేజపరుస్తాయి అని అన్నారు. గురువులు తమ అంకితభావం, కృషితో అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దుతూ,సమాజానికి వెలుగునిచ్చే దారిగా నిలుస్తారని ఆయన కొనియాడారు. ఉపాధ్యాయుల త్యాగం, సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ వెంకట్,ఎంపిడిఓ గ్యామా,ఉపాధ్యాయులు మరియు దోమ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ బ్యాగరి శ్రీనివాస్ మండల అధికారులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆధాయానికి గండి కొట్టిన రైస్ మిల్లర్

**-తాండూరు డివిజన్లో భారీ కుంభకోణం**

**-కృష్ణసాయి రైస్ ఇండస్ట్రీస్ మిల్లు నిర్వాహకుల బాగోతం**

**-రూ 6 కోట్ల విలువచేసే బియ్యం పక్కదారి**

**-రైస్ మిల్ నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**-ఫోర్జరీ సంతకాలతో మోసగించారు**

**-పోలీసులను ఆశ్రయించిన రవిందర్ గౌడ్**







**యాలాల /తాండూర్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** – తాండూరు సబ్ డివిజన్ పరిధిలో ఓ రైస్ మిల్లర్ బాగోతం బయటపడింది. రూ 6 కోట్లకు పైగా బియ్యాన్ని పక్కదారి పట్టించి ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొట్టాడు ఓ రైస్ మిల్లర్. తాండూర్ డి. ఎస్. పి బాలకృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 2025 జూలై 26 న తాండూర్ మండలం సంగెం కలాన్ గ్రామానికి చెందిన సంగెం రవీందర్ గౌడ్ ( రవి గౌడ్)కు చెందిన సర్వేనెంబర్ 81/1 చెన్నారం గ్రామ శివారులో కృష్ణసాయి రైస్ ఇండస్ట్రీస్ పేరుతో ఒక రైస్ మిల్లు ఉన్నట్లు తెలిపారు. ఇట్టి రైస్ మిల్లును తాండూర్ కు చెందిన అవిటి సంతోష్ కుమార్ కు 2022 సంవత్సరంలో ఏడాదికి రూ 10 లక్షల రూపాయలు చొప్పున ఒప్పందం కుదుర్చుకుని లీజుకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం రైతుల ద్వారా కొనుగోలు చేసిన వడ్లను బియ్యం గా మార్చడం కోసం లీజుకు నడుపుతున్న సంతోష్ కుమార్ పేరుపై కృష్ణ సాయి రైస్ ఇండస్ట్రీస్ మిల్లుకు వడ్లను తరలించినట్లు చెప్పారు. ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లని రైస్ మిల్లు యజమాని వచ్చిన బియ్యాన్ని ప్రభుత్వానికి చెందిన గోడౌన్లకి తరలించాల్సి ఉంది. కానీ అక్రమంగా అట్టి బియ్యాన్ని ఓ పెన్ మార్కెట్కు తరలించి రూ 6 కోట్ల 38 లక్షలకు పైగా ప్రభుత్వ సొమ్మును అపహరించుకున్నట్లు వివరించారు. 2022 – 23 సంవత్సరంలో 142 క్వింటాళ్ల వడ్లు కాగా 2023 – 24 సంవత్సరంలో 17వేల, 265 క్వింటాళ్ల వడ్లని పక్కదారి పట్టించి మోసం చేశారని రవీందర్ గౌడ్ పోలీసులకి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నట్లు డి. ఎస్. పి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన రూ 6 కోట్ల 38 లక్షల 51 వేల రూపాయల పెనాల్టీని విధిస్తూ ప్రభుత్వం నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. రైస్ మిల్లును లీజుపై నడుపుతున్న సంతోష్ కుమార్, మరో వ్యక్తి చల్లా వెంకటేశం, ఇద్దరు కలిసి రైస్ మిల్లు లీజు దారైనా సంతోష్ కుమార్ భార్య శ్వేత కలిసి మిల్లులోని బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలించి ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని ప్రభుత్వం గోడౌన్ లో తరలించకపోవడం మూలంగా సుమారు రూ 6కోట్లకు పైగా పెనాల్టీ వచ్చేలా చేసి మోసం చేసారని తాండూరు డిఎస్పి కి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన యాలాల పోలీసులు సివిల్ సప్లై అధికారుల వద్దనుంచి వడ్లకు సంబంధించిన డాక్యుమెంట్ల ను( వడ్లు తరలించిన పత్రాలను) కృష్ణ సాయి ఇండస్ట్రీస్ కి సరఫరా అయిన లారీల వివరాలు, వాటిని రిసీవ్ చేసుకున్న వివరాలు రైస్ మిల్లు లీజ్ దారు సంతోష్ కుమార్ కు చెందిన బ్యాంకు ఖాతాలు పరిశీలించడం జరిగిందని చెప్పారు.

ఫిర్యాదు దారుడైనా సంగెం రవీందర్ గౌడ్, సంతోష్ కుమార్, భాగస్వామిగా ఉన్న మరో వ్యక్తి చెల్లా వెంకటేశం ని నిలదీసి అడగడంతో తాము చేసిన తప్పును అంగీకరించి రూ కోట్ల పది లక్షల రూపాయల విలువ చేసే మూడు బ్యాంకు చెక్కులు అందజేసినట్టుగా చెప్పారు. అందులో ఒక చెక్కు సంతోష్ కుమార్ ఇచ్చినట్టు మరో చెక్కు సంతోష్ కుమార్ భార్య శ్వేత ఇచ్చినట్లు, మూడవ చెక్కుని చెల్లా వెంకటేష్ ఇచ్చినట్లుగా ఉన్నాయని చెప్పారు. అట్టి చెక్కులను ఫిర్యాదుదారుడు రవీందర్ గౌడ్ తన హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో డిపాజిట్ చేయగా, అట్టి మూడు చెక్కులకు సంబంధించిన నగదు మొత్తం లేకపోవడం మూలంగా అట్టి చెక్కులు రద్దు అయినట్లు చెప్పారు. (చెక్ బౌన్స్ ) అంతేకాకుండా ఒక చెక్ అకౌంట్ సంతోష్ భార్య శ్వేత పేరుపై లేదని అట్టి ఎకౌంటు సంతోష్ పేరుపైనే ఉందని బ్యాంకు అధికారులు గుర్తించినట్లు తెలియజేశారు. కేసు విచారణలో భాగంగా 2022 – 23 సంవత్సరంలో ఖరీఫ్, రబి సీజన్ కాగా 2023 – 24 ఖరీఫ్, రబి సీజన్లో ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లని కొంత మేరకు రైస్ మిల్లు నిర్వాకుడు సంతోష్ కుమార్ అట్టి బియ్యాన్ని ప్రభుత్వానికి సరఫరా చేసినట్లు నమ్మించి. మిగతా వడ్లు, బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో విక్రయించినట్లు విచారణలో తేలిందని చెప్పారు. అంతేకాకుండా రవీందర్ గౌడ్ ని మరోసారి మోసం చేయాలనే ఉద్దేశంతో సంతోష్ కుమార్ తన వ్యాపార భాగస్వామి అయిన అయిన చెల్లా వెంకటేష్ సూచన మేరకు ఒక చెక్కును తన భార్య శ్వేత సంతకాన్ని తనే ఫోర్జరీ చేసి రవీందర్ గౌడ్ కు ఇవ్వడం జరిగిందనే గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మూడు చెక్కులకు సంబంధించిన మొత్తం రూ కోట్ల పది లక్షల రూపాయలు కూడా వారి బ్యాంకు ఖాతాలో నగదు ఉండని కారణంగా చెక్కులు (రద్దు) బౌన్స్ అయినట్లు చెప్పారు. రవీందర్ గౌడ్ కి రైస్ మిల్లు నడపడంలో అనుభవం లేని విషయాన్ని గమనించిన ఎ 2 నేరస్తుడు చెల్లా వెంకటేష్, ఏ 1 నేరస్తుడు సంతోష్ కుమార్ లు ప్రభుత్వం నుంచి తీసుకున్న వడ్లని బ్లాక్ మార్కెట్లో విక్రయిం చి ఫిర్యాదుదారుడికి రూ 6 కోట్ల 38 లక్షల 51 వేల రూపా యల డిమాండ్ నోటీస్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా ఇవ్వడానికి కారకులయ్యారని వివరించారు. పోలీసుల చేపట్టిన విచారణ ద్వారా ఏ 1) సంతోష్ కుమార్ మరియు ఏ 2) చెల్లా వెంకటేషంలు చెక్కులపై ఫోర్జరీ సంతకం చేసి ఫ్రాడ్ చేశారని రుజువయి నందున అట్టి ఇద్దరు వ్యక్తులను కూడా యాలాల పోలీసులు 9 సెప్టెంబర్ 2025 నాడు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డి. ఎస్. పి బాలకృష్ణారెడ్డి వెల్లడించారు. ఇట్టి కేసులో ఇంకా ఎంత మందిని మోసం చేశారనే అంశంతో పాటు బ్లాక్ మార్కెట్ లో ఈ వడ్లను ఎవరికి విక్రయించారు. అక్రమంగా సంపాదించిన డబ్బుని ఏ విధంగా ఎక్కడ పెట్టారు అనే విషయాన్ని తెలుసుకోవడం కొరకు పోలీస్ కస్టడీకి కోరడం జరుగుతుందని డిఎస్పి పూరించారు.

# మండల కేంద్రంలో యూరియా కొరత

## గంటల తరబడి క్యూలైన్ లో నిలబడ్డ రైతులు అయినా దొరకని యూరియా బస్తాలు



**కుల్కచర్ల మండలం సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో యూరియా కొరత రోజురోజుకు పెరుగుతుంది బుధవారం ఉదయం నుండి గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి ఉన్నా కూడా యూరియా బస్తాలు దొరకడం లేదని ఇలానే ప్రతిరోజు జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ఇకనైనా తమ సమస్యలను వ్యవసాయ శాఖ అధికారులు కానీ సొసైటీ అధికారులు కానీ పట్టించుకోని యూరియా బస్తాల కొరత ను నియంత్రించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# భారీ వర్షం కు షేకం వాడక ఫుల్

**-నిలిచిపోయిన వాహనాలు**

**-ఇబ్బంది పడ్డ ప్రజలు**





**బషీరాబాద్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** బుధవారం రోజు మధ్యాహ్నం రెండుగంటల సమయంలో బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో కురిసిన భారీ వర్షానికి ఎగువ నుండి వర్షపు వరద నీరు బషీరాబాద్ టు జీవన్గి వెళ్లే మార్గమధ్యంలో షేకం వాడక కల్వర్టు పైనుంచి భారీగా కురిసిన వర్షపు నీరు నిండుకుండ లాగా ప్రవహించడం జరిగింది. ఈ ప్రాంతంలో నిత్యం తిరిగే ప్రజలు వాహనాదారులు ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడం జరిగింది. ఇతర గ్రామాల నుండి జీవన్గి గ్రామానికి వ్యవసాయ పనులకు మహిళలు వస్తూ ఉంటారు, గనులకు వెళ్లే ప్రజలు సేకం వాడుక దగ్గరనే ఆగి ఉన్నారు జీవన్గి, క్యాద్గిర, గంగ్వార్, బషీరాబాద్ వెళ్లే వారికి చాలాఇబ్బంది ఏర్పడింది కొంతమంది జీవన్గి గ్రామ యువకులు అక్కడున్న మహిళలను చేతులు పట్టుకొని ఆ వరద నీటి నుంచి అవతలికి ఇవతలికి పంపించడం జరిగింది. జీవన్గి బస్సు ,ఆటోలు, బైకులు, వరద నీరు ఎక్కువగా ప్రవహిస్తున్నందున ఎక్కడి వాహనాలు అక్కడే నిలుపుకోవడం జరిగింది.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-పాఠశాలలపై మరింత నమ్మకం పెంచాలి**

**-ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన కొనసాగించాలి**

**-మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్**




**తాండూర్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి :-** 2025- 26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురు ఉపాధ్యాయులను పిఆర్టియు టి ఎస్ తాండూర్ మండల ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. బుధవారం రోజు పి ఆర్ టి యు తాండూర్ మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ పురుషోత్తం రెడ్డి ల సమక్షంలో తాండూర్ పట్టణంలోని ప్రభుత్వ (జూనియర్) ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాండూరు మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులతో పాటు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను తాండూర్ మండల పిఆర్టియు టి ఎస్ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న భారత ఉపరాష్ట్రపతి దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున ఎంతో గౌరవప్రదమైన అవార్డులను పొందుతున్న ఉపాధ్యా బృందంతో పాటు సహ ఉపాధ్యాయులు అందరు కూడా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యార్థులను ఉన్నత స్థాయికి వచ్చేలాగున కృషి చేయాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులను సహా ఉపాధ్యాయులతో కలిసి సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు మండల పి ఆర్ టి యు టి ఎస్ కార్యవర్గ సభ్యులు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**కొడంగల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని మాజీ సర్పంచ్ అన్నారు, బుధవారం కోడంగల్ మండలం పర్సాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లుర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమస్ఫూర్తిని రగిల్చారని కొనియాడారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య. చాకలి నాగప్ప. రజక సంఘం అధ్యక్షులు కృష్ణ. అశోక్. భాగ్యలక్ష్మి. మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి...

### ...చాకలి ఐలమ్మ స్ఫూర్తి,పోరాటం యావత్ తెలంగాణ ప్రజానీకానికి ఆదర్శం



**పరిగి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :**పరిగి పట్టణంలో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలతో ప్రజ సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ కొముురె లక్ష్మన్న, సామాజికవేత్త దేవనోనిగూడెం వేంకటన్న, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, సిపిఐ డివిజన్ కార్యదర్శి పీర్ మహమ్మద్, జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం హోహర్నిషలు కృషి చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. అదేవిధంగా విస్నూరి దొర రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేసి పేద, బీద వర్గాలకు సమానంగా భూములు పంచి దున్నేవాడికే భూమి కావాలని చివరి శ్వాస వరకు ఉద్యమించిన మహాయోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రజక సంఘం నాయకులు రాములు, ఎర్రగడ్డ పల్లి మొగులయ్య, చాకలి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ..

### -బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యానాయక్



**పరిగి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం హక్కులను సాధించిన వీరనారి ఐలమ్మ అని బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాత్లావత్ గట్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని, అణచివేతకు అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన ఆమెను ఆదర్శంగా తీసుకోని ఐలమ్మ ఆశయాల సాధన కోసం మనమందరం పని చెయ్యాలని అన్నారు, ఐలమ్మ ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, రజక సంఘం మహిళా నాయకురాలు సునీత, తెలంగాణ ఉద్యమా కారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, గౌరబంజారా హక్కుల సాధన సమితి అధ్యక్షులు, వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు వీరేందర్ నాయక్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలకు రెండు పడకల గదులు ఇవ్వాలి

**కొడంగల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వం చేపడుతున్న రోడ్డు వెడల్పు విస్తరణ పనుల్లో భాగంగా ఇల్లు కోల్పోతున్న కుటుంబాలకు రెండు పడకల గది ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, అంబేద్కర్ యువజన ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబులు అన్నారు, బుధవారం కోడంగల్ లో ఇండ్లు కోల్పోతున్న వారికి రెండు పడకల గది ఏర్పాటు చేయాలని కాడ ప్రత్యేక అధికారికి మెమొరండం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు లో భాగంగా పేద దళితులు మైనారిటీలు, బీసీలు సుమారుగా 75 కుటుంబాలు ఇండ్లు కోల్పోయి చంటి పిల్లలతో రోడ్లపైన పడవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు, ప్రభుత్వం అభివృద్ధి చేస్తామంటే సంతోషమే ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం ఇస్తున్న రెండు పడకల గదులను ఇవ్వాలన్నారు, ఇండ్లు కోల్పోతున్న వారిలో అనేకమంది బడుగు, బలహీనవర్గాల కుటుంబాలకు చెందినవారని, ఆర్థికంగా చితికిపోయి ఉన్నారన్నారు, ప్రస్తుతం ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలకు రెండు పడకల గదులు ఇచ్చేంతవరకు స్థావరాలు ఏర్పాటు చేయించి ఇవ్వాలన్నారు, ఇండ్లు కోల్పోతున్న 75 కుటుంబాలకు ప్రభుత్వం జీవనోపాధి కల్పించాలన్నారు, ప్రతి కుటుంబానికి 150 గజాల ఇల్లు కేటాయించాలన్నారు, ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తెలిపారన్నారు, ఈ కార్యక్రమంలో కొడంగల్ మాజీ సర్పంచ్ రమేష్ బాబు. జీ. జగన్మోహన్. ఎన్. మొగులప్ప. ఎం. శ్రీనివాస్ ఎండి. నియాజ్. జవీద్. ఎం. శ్రీనివాస్. బాధితులు బి. ఎల్లమ్మ. కే. లక్ష్మణ్. కామదాల పకీరప్ప. మాల వెంకటమ్మ. రాంపురం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# పైసా లేనిది ఫైల్ ముందుకు కదలటం లేదు.

### - జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు,
### - కమిషన్ ఏజెంట్ ను కలిస్తేనే చక చక ఫైల్ ముందుకు,
### - కుదరకపోతే ఫైల్ ఎక్కడో ఒక్క చోట ఆగిపోవాల్సిందే.



**ధారూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)** ధారూర్ మండలం తాహ సిల్దార్ కార్యాలయం అధికారుల పరిస్థితి రోజు రోజుకూ దారుణంగా తయారవుతుంది.
పైసా లేనిది ఫైల్ ముందుకు కదలటం లేదు అని దోర్నాల గ్రామానికి చెందిన మహిపాల్ బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వెళ్లి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కు వినతి పత్రం అందజేశాడు. తహసీల్దార్ ను నేరుగా కలిస్తే పని కావటం లేదు. వాలు పెట్టిన కమిషన్ ఏజెంట్ ని కలిస్తే పని చక చక ఫైల్ ముందుకు వెళు తుంది. లేదంటే రిజిస్టర్ డాక్యుమెంట్ తయారు చేసే ఆన్లైన్ వలని అయిన కలవాలి. బేరం కుదరకపోతే ఫైల్ ఎక్కడో ఒక్క చోట ఆగిపోవాల్సిందే. ప్రభుత్వం తల పెట్టిన ప్రతిష్ఠాత్మకమైన రెవిన్యూ సదస్సు లో వచ్చిన భూసమస్యలను సైతం వదలలేదు ఫోన్ చేసి మరీ తహసిల్దార్ కార్యాలయానికి రండి మీది చాలా పెద్ద సమస్య రెవిన్యూ సదస్సు లో తీరదు. మేము పై ఆఫీసు లో వారితో మాట్లాడి చెప్తం అని రొండు మూడు రోజులు ఫోన్ చేయకుండా తర్వాత చేసి డాక్యుమెంట్ రిజిస్టర్ దగ్గర ఆన్లైన్ చేపించి ఫలానా వ్యక్తి కి కలవండి అని చెప్తారు. రేషన్ కార్డు లు మీ సేవ సెంటర్ లో ఆన్లైన్ చేసిన రిసీప్ట్ తో డైరెక్ట్ తహసీల్దార్ లాగిన్ నుండి డిసిఎస్ అప్రువుల్ కు వెళ్తుంది ఇది పెద్ద లీడర్ చెప్తెనో పని అయింది అనుకోకండి వాళ్ళు నిర్ణయించిన కమిషన్ ఏజెంట్ ద్వారా అవుతుంది. బడా లీడర్ లు సైతం షాక్ అవల్సిందే. రైతులు తహసిల్దార్ కార్యాలయ అధికారుల తీరు పై ప్రజలు హసహనం వ్యక్తం చేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే ప్రజలు వివిధ పనుల నిమితం తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళితే ఈపని నాదికాదంటే నాదికాదు అన్ని ప్రజలతో కార్యాలయ సిబ్బంది అనడంతో ప్రజలు ఆచర్యానికి గురి అవుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



### చౌడాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 10 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చౌడాపూర్ మండల కేంద్రంలో భూస్వాముల దురాతాలపై తిరగబడ్డ బహుజన దిరవనిత నిరంకుశ తత్వాన్ని ధిక్కరించిన సాయుధ పోరాట యోధురాలు పీడిత ప్రజల మహిళా రైతు కూలీల రక్షణ నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా... ఆ వీర వనితకు ఇవే మా జోహార్లు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ గ్రామ కమిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ పెద్దలు పాల నర్సింలు, మఠం రాజశేఖర్, గూడెం రాములు, పరిగి శీను, సేవ్వ రమేష్, ముబీన్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు దాసు, బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ సభ్యులకు సన్మానించడం జరిగింది. అధ్యక్షులు పాల చంద్రకాంత్, ఉపాధ్యక్షులు పరిగి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి అంజయ్య, కార్యదర్శి బ్యాగరి రాజు, మాల యాదగిరి, యువ నాయకులు గంగపురి నర్సింలు, సత్తయ్య, అన్వర్, భరత్ కుమార్ ప్రసాద్, చాకలి యాదయ్య, గూడెం రాములు, బ్యాగరీ కృష్ణయ్య, బ్యాగరీ బాలయ్య, అంజయ్య, దాసరి రామకృష్ణ, మహేష్, ప్రసాద్, ప్రవీణ్, ఈ కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ వీరవనితకు జోహార్లు తెలపడం జరిగింది.